RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 234 ఆదివారం, సెప్టెంబర్ 06, 2026, పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

## రూ.70 వేల కోట్లతో దేశంలోనే అతిపెద్ద

# ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు..

**హైదరాబాద్, సెప్టెంబర్ 5:** తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించడంలో కీలక ముందడుగు వేసింది. దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు దిగ్గజ సంస్థ టీసీఎస్ ముందుకొచ్చింది. దీని ద్వారా రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెటనుంది. ఒక గిగా వాట్ సామర్థ్యంతో ఏర్పాటు చేసే ఈ డేటా సెంటర్ ద్వారా 7 వేల ఉద్యోగాలు రానున్నాయి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలోనే ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా కేంద్రం హైదరాబాద్ నగరంలో ఏర్పాటుకు సంబంధించిన కీలక ముందడుగు పడింది. టీసీఎస్ హైపర్‌వాల్ట్, తెలంగాణ ప్రభుత్వం మధ్య ఒప్పందం జరిగింది. సచివాలయంలో ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో హైపర్‌వాల్ట్, ప్రభుత్వ ప్రతినిధులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. మొత్తం 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. 1 గిగా వాట్ సామర్థ్యంతో ఏఐ డేటా సెంటర్ కోసం రూ.70 వేల కోట్ల పెట్టుబడులు



పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 7 వేల మంది ఉద్యోగవకాశాలు లభిస్తాయి.ఒప్పందంపై సంతకాల అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. టాటా ప్రాజెక్టుతో బ్లూ కాలర్ ఉద్యోగాలు పెరుగుతాయని, అందుకే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుతో తన కల నిజమైందని సీఎం ఉద్ఘాటించారు. ఇంత పెద్ద మొత్తం పెట్టుబడి రాష్ట్రానికి రావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. తెలంగాణకు ఇది గొప్ప శుభవార్త అని వ్యాఖ్యానించారు. దావోస్ సదస్సులో టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్‌ను కలిసి పెట్టుబడులు పెట్టాలని కోరామని రేవంత్ తెలిపారు. టాటా, టీసీఎస్ , హైపర్ వాల్ట్ సంయుక్తంగా రూ.70 వేల కోట్ల భారీ పెట్టుబడి పెడుతున్నాయని వెల్లడించారు.ఏఐ డేటా సెంటర్ ద్వారా 7 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం చెప్పారు. కొంగరకలాన్ ఫ్యూచర్ సిటీకి త్వరలోనే రేడియల్ రహదారి వేసి, దానిని భారతరత్న రతన్ టాటాకు అంకితం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రకటించిన లక్ష్యాలకు అనుగుణంగా తాము పనిచేస్తున్నామని రేవంత్ రెడ్డి అన్నారు. 2037 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా పనిచేస్తున్నామని సీఎం వివరించారు.తమ ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి తాము కష్టపడి పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. అన్ని రంగాలను ఏఐ రీప్లేస్ చేస్తుంది.. కానీ బ్లూ కాలర్ ఉద్యోగాలను రీప్లేస్ చేయదని చెప్పా రు. ఈ సందర్భంగా 2037 వరకు తామే అధికారంలో ఉంటామని ఆయన పునరుద్ఘాటించారు.

## దొంగదెబ్బ తీస్తామంటే ఇక్కడ

# చూస్తూ ఊరుకునేవారు లేరు

### : సీఎం రేవంత్



**హైదరాబాద్, సెప్టెంబర్ 5:** పేరుతో ఓట్ల తొలగింపునకు కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపి ంచారు. కొడంగల్‌లో కార్యకర్తలు, స్థానిక నాయకులతో సమావేశమైన ఆయన ఓటర్ల జాబితా సవరణపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీజేపీయేతర రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకుంటున్నారని.. తెలంగాణలోనూ కాంగ్రెస్ అనుకూల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లపై దృష్టి పెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ కూడా బీజేపీకి మద్దతు ఇస్తోందన్నారు.కేంద్ర ప్రభుత్వం ా×= పేరుతో ఓట్లను తొలగించే కుట్ర చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. తెలంగాణలో దొంగదెబ్బ తీస్తామంటే ఇక్కడ చూస్తూ ఊరుకునేవారు లేరని అన్నారు. కొడంగల్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. ఇవాళ ఆయన నివాసంలో కార్యకర్తలు, స్థానిక నాయకులతో సమావేశమయ్యారు. కొడంగల్ ప్రజలు తనను గుండెల్లో పెట్టుకోవడం వల్లే జాతీయ స్థాయిలో కొడంగల్‌కు ఈ గుర్తింపు, గౌరవం వచ్చిందన్నారు. ా×= విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. నాయకులు కూడా పేదల ఓట్లు తొలిగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.'బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలను టార్గెట్ చేశారు. మహారాష్ట్ర, బిహార్, బెంగాల్ ఎన్నికల్లో అలాగే గెలిచారు. తెలంగాణలోనూ అలాగే గెలవాలని బీజేపీ ప్రయత్నిస్తోంది.

## స్క్రీన్ టైమ్ తగ్గేలా చూడటం అవసరం..

### ఉపాధ్యాయులకు ప్రధాని మోదీ సూచన..



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:** ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ అవార్డు పొందిన ఉపాధ్యాయులతో భారత ప్రధాని నరేంద్ర మోదీ ముఖాముఖీ నిర్వహించారు. ముఖాముఖీ సందర్భంగా పిల్లలు సెల్‌ఫోన్లకు బానిసలుగా మారటంపై ఆయన ఆసక్తికర కామెంట్లు చేశారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'స్క్రీన్ టైమ్ ఓ వ్యసనంలా మారింది. నాకో ఆలోచన వచ్చింది. మైదానంలో ఆడే ఆటలపై పిల్లలకు ఆసక్తి పెరిగేలా చేస్తే స్క్రీన్ అడిక్షన్ నుంచి వారు బయటపడే అవకాశం ఉంది. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా ముఖ్యం' అని అన్నారు.ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'కొన్ని ప్రధాన నగరాల్లోని విశ్వవిద్యాలయాలలో డ్రెస్ కోడ్ వివాదానికి సంబంధించి, చాలావరకు అవగాహన లోపం కనిపిస్తోంది. కొన్నిసార్లు ఎటువంటి వివరణ ఇవ్వకుండానే విద్యార్థులపై నిబంధనలను రుద్దుతున్నారు. ఉపాధ్యాయులు డ్రెస్ కోడ్ చుట్టూ చోటుచేసుకుంటున్న పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలి. ఇటువంటి చర్యల కారణంగా పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు వస్తున్నాయా అని గమనించాలి. పిల్లల జీవితాలతో మమేకం కావడానికి మనం పాఠ్యపుస్తకాలు, సిలబస్‌లను దాటి ముందుకు రావాల్సిన అవసరం ఉంది' అని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీని నిషేధిత జాబితాలో పెట్టే రోజు

# దగ్గరలోనే ఉంది

### : కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 5:** యూత్ డిక్లరేషన్‌లో 24 హామీలు ఇచ్చారు.. ఒక్కటంటే ఒక్కటి అమలు కూడా చేయలేదని అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న నిరసన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 100 రోజుల్లో అన్నీ అమలు చేస్తామని డైలాగులు కొట్టారు.. 1000 రోజులు అయిపోయింది.. 100 రోజులకు 10 రెట్లయింది.. ఏం చేసినవయా..? చెప్పు అంటే ఏమీ లేదన్నారు.బకాసురుల్లాగా మేస్తున్నరు.. కుంభకర్ణుల్లాగా పంటున్నరు.. పందికొక్కుల్లాగా తి ంటున్నరు... అది తప్ప ఏదీ లేదు చేసింది.. ఇక మీదికెళ్లి.. తి న్నది



అరగక కేసీఆర్ రాజీనామా చేయాలని తీట మాటలు మాట్లాడుతున్నారు.. ఎవరు చేయాలే.. ఎందుకు చేయలే రాజీనామా..? అని నేను అడుగుతున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ రాజీనామా చేయాల్నా.. మీరు చెప్పాలే.. ఎవరు చేయాలే రాజీనామా.. అని కేటీఆర్ అడిగితే.. విద్యార్థులంతా ముక్తకంఠంతో రేవంత్ రెడ్డి అంటూ సమా ధానమిచ్చారు. 100 రోజులు అని చెప్పి 1000 రోజులు మోసం చేసిన ధోకేబాజ్ (మోసగాడు)రాజీనామా చేయాల్నా లేదా.. అని అడిగారు. నిరుద్యోగులను నిండా ముంచిన లఫంగా పార్టీ కాంగ్రెస్ ఇయ్యాళ్ల పెద్ద పెద్ద మాటలు మాట్లాడు తోంద న్నారు.ఒక్క మంత్రిని బర్తరఫ్ చేయడం కాదు.. మీ కాంగ్రెస్ ప్రభుత్వాన్నే బర్తరఫ్ చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని కేటీఆర్ ఫైర్ అ య్యారు. పేద ప్రజల భూములతో ఇవాళ కాంగ్రెస్ పార్టీ చెలగాటమాడుతోంది. కోట్ల ఎకరాల భూములను నిషేధిత జాబితాలో పెట్టిన కాంగ్రెస్ పార్టీ.. మీ పార్టీని నిషేధిత జాబితాలో పెట్టే రోజు దగ్గరలో ఉందని కేటీఆర్ హెచ్చరించారు. 365 రోజుల్లో 2 లక్షల ఉద్యోగాలిస్తాం.. అని మా తమ్ముళ్లు, చెల్లెళ్లను మోసం చేసి వాళ్లు పోయి వాళ్ల తల్లిదండ్రులు, దగ్గరలోనే ఉన్నాయన్నారు.

## కేసీఆర్‌లానే రేవంత్ కూడా

# భూములమ్మే ప్రయత్నం

### : కిషన్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 5:** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో ధరణి పేరుతో బీఆర్ఎస్ మోసం చేసిందని.. ఇప్పుడు భూభారతి పేరుతో కాంగ్రెస్ అవినీతికి తెరలేపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు దోచుకోవడానికే 22 ాా తీసుకొచ్చారని అన్నారు. పట్టాలు, పర్మిషన్లు ఉన్న భూములను 22 ాాలో చేర్చారని మండిపడ్డారు. కేసీఆర్‌లానే రేవంత్ కూడా భూములమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం భూములు అమ్మడమే అంటూ వ్యాఖ్యానించారు.భూములు అమ్మకపోతే ప్రభుత్వం నడవలేని పరిస్థితి ఉందని కేంద్ర మంత్రి దుయ్యబట్టారు. వక్ఫ్ భూములపై తప్ప అన్ని భూములపై సీఎం రేవంత్ కన్నేశారని విమర్శించారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా తెలంగాణలో భూములు అమ్మాలని.. ఢిల్లీలోని కాంగ్రెస్‌కు ఇవ్వాలంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణను == రియల్ ఎస్టేట్ సంస్థగా మార్చారంటూ కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మాజీ సీఎం కు తెలంగాణ బాధ్యతలు

# రాహుల్ ఆకస్మిక నిర్ణయం వెనుక

**హైదరాబాద్, సెప్టెంబర్ 5:** తెలంగాణ కాంగ్రెస్ లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజా వివాదాలు.. నిర్ణయాల వేళ పార్టీ హైకమాండ్ అనూహ్య నిర్ణయం తీసుకుంది. దక్షిణాది రాష్ట్రాల పైన ఫోకస్ చేసిన పార్టీ నాయకత్వం వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం తెలంగాణ లో కీలక నిర్ణయాలకు సిద్ధమైంది. అందు లో భాగంగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మార్పు చేస్తున్నారు. మాజీ సీఎంకు పార్టీ బాధ్యతలు అప్పగించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇక నేరుగా పార్టీ హైకమాండ్ తెలంగాణలో పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించాలని నిర్ణయించినట్లు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ వ్యవహారాల పైన రాహుల్ ఫోకస్ చేసారు. పార్టీ విజయం సాధించిన తరువాత దీపాదాస్ మున్షీని పార్టీ ఇంఛార్జ్ గా నియమించారు. కాగా, ఇప్పుడు ఇతర రా ష్ట్రాల్లో అవసరాలు.. మారుతున్న రాజకీయ సమీకరణాలకు అను



గుణంగా కొత్త ఇంఛార్జ్ ల నియామకం పైన నిర్ణయాలు జరుగుతున్నాయి. ఇక, ప్రస్తుత తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షీ నటరాజన్ స్థానంలో ఛత్తీస్ ఘడ్ మాజీ సీఎం భూపేష్ బగెల్ ను నియమించాలని డిసైడ్ అయ్యారు. మీనాక్షీ సేవలు త్వరలో ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో వినియోగించాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ప్రస్తుత మార్పులు చేస్తున్నట్లు చెబుతున్నారు. త్వరలో ఎన్నికలు జరిగే పంజాబ్, గోవా, ఉత్తర ప్రదేశ్, గుజరాత్, ఉత్తరాఖండ్ పైన కాంగ్రెస్ హైకమాండ్ ఫోకస్ చేసింది. అక్కడ ప్రత్యేకం గా ఎంపికగా చేసిన పార్టీ నేతలను మొహరిస్తోంది. ఈ ఎన్నికలు కాంగ్రెస్ నాయకత్వానికి ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి.ఇదే సమయంలో తెలంగాణలో పార్టీని మరింతగా బలోపేతం చేయటంతో పాటుగా పీసీసీ – జిల్ కేడర్ మధ్య సమన్వయం కోసం కొత్త నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఇప్పటికే కసరత్తు కొనసాగుతోంది. కొండా సురేఖ వేటు విషయంలో కఠినంగా వ్యవహరించిన పార్టీ నాయకత్వం ఎక్కడా పార్టీకి నష్టం చేసే చర్యలను ఉపేక్షించకూడదని నిర్ణయించింది. మీనాక్షి నటరాజన్ కు పంజాబ్ బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. పంజాబ్, గోవా, వ్యవహరిస్తే పూర్తి వేస్తోంది.

# నా గురువు చేతిలో నేనూ దెబ్బలు తిన్నాను

### : సీఎం చంద్రబాబు

**విజయవాడ, సెప్టెంబర్ 5 :** తాను చదువుకునే రోజుల్లో భక్తవత్సలం అనే ఉపాధ్యాయుడి చేతిలో దెబ్బలు తిన్నానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు ఉపాధ్యాయులుగా ఉన్న వారు కూడా దెబ్బలు తిన్నవాళ్లేనని పేర్కొన్నారు. నేడు విద్యార్థులు మరింత సుకుమారంగా మారిపోయారని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఈరోజు (శనివారం) విజయవాడలోని 'ఎ' కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు.ఆ ప్రిన్సిపాల్‌ను దారుణంగా చంపేశారు..మొన్న రంపచోడవరంలో ఓ అమ్మాయి బాగా మాట్లాడిందని.. ఆ తర్వాత చూస్తే ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అంటే విద్యార్థుల్లో క్లాస్ రూమ్‌తో పాటు, బయట జరిగే పరిస్థితులు ప్రభావితం



చేస్తున్నాయని అన్నారు. మొన్న పదోతరగతి చదివే పిల్లలు ప్రిన్సిపాల్‌ను దారుణంగా చంపేశారని చెప్పారు. విజయ నగరంలో ఫోన్ చూడవద్దంటే.. తల్లిని కూడా చంపేశారని ప్రస్తావించారు. విశాఖపట్నంలో టీచర్ హోంవర్క్ చేయలేదని కొడితే.. పిల్లాడు చనిపోయాడని అన్నారు. కొంతమంది పిల్లలు పరీక్షలు పాస్ కాలేమనే భయంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనం మారిన పరిస్థితులకు అనుగుణంగా సున్నితంగా ఉపాధ్యాయులు ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇక్కడ 175 మంది బెస్ట్ గురువులు ఉన్నారని ప్రస్తావించారు. ఏఐలో కూడా చాలా మార్పులు వస్తున్నాయని.. వాటిని కూడా గమనించాలని అన్నారు. టెక్నాలజీని అవైడ్ చేయలేరని... ఎవరైనా స్వీకరించాలి.. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.టీచింగ్ ప్రొఫెషన్ ఇప్పుడు బాగా మారిపోయింది..టెక్నాలజీతో కొత్త సవాళ్లు , కొత్త అవకాశాలు వస్తున్నాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏఐ వల్ల గురువు, విద్యార్థికి ఒకే సమాచారం వస్తోందని పేర్కొన్నారు. కానీ టీచర్‌కు ప్రత్యామ్నాయం మళ్లీ మరొక టీచరే మాత్రమేనని తెలిపారు. టెక్నాలజీతో అనేక కొత్త సవాళ్లు వచ్చాయని చెప్పుకొచ్చారు. 'టీచింగ్ ప్రొఫెషన్ ఇప్పుడు బాగా మారిపోయింది. నేను సీఎంగా బాధ్యత చేపట్టిన తర్వాత మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశాను. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే టీచర్ నియామకం ముఖ్యమని చెప్పాను.

# రాజీనామా చేయాల్సింది

## కేసీఆర్ కాదు.. రేవంత్ రెడ్డి

### : హరీశ్ రావు



**సిద్దిపేట, సెప్టెంబర్ 5:** కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విరుచుకుపడ్డారు. ఈరోజు (శనివారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. కాంగ్రెస్ సంబరాలు దేని కోసం.. అధికారంలోకి రావడానికి చేసిన హామీలన్నీ విస్మరించినందుకా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరు ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నటుగా ఉందంటూ ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పని తీరును ప్రజలు అసహ్యించు కుంటున్నారన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, జీఓ నం 97 రద్దు, రైతులకు న్యాయమైన కరెంట్ కోసం, ప్రజా సమస్యలు ఎజెండాగా అసెంబ్లీలో బీఆర్ఎస్ కొట్లాడుతోందని తెలిపారు. కుంభకోణాల మయంగా మారిన ప్రభుత్వం కాంగ్రెస్ అంటూ మాజీ మంత్రి విమర్శించారు. రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తే.. కేసీఆర్ రాజీనామా చేయాలంటున్నారని మండిపడ్డారు. రాజీనామా చేయాల్సింది కేసీఆర్ కాదు రేవంత్ రెడ్డి అని అన్నారు.

# పాలకుల నిర్లక్ష్యం
# ప్రాణాలను పణంగా పెట్టి రైతుల ప్రాయాణం

- వాగు దాటేందుకు కట్టెల వంతెన కట్టుకున్న రైతులు..
- పరిగిలో పాలకులు, అధికారుల వైఫల్యం.. రైతుల ఆగ్రహం..



**పరిగి, సెప్టెంబర్ ( తెలంగాణ డైలి న్యూస్ ):** వంతెన లేక రైతుల అవస్థలు పెద్ద వాగు దాటి పొలాలకు వెళ్లేందుకు సరైన దారి లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, పాలకుల చుట్టూ తిరిగినా ఎవరినుంచీ స్పందన కరువవడంతో, విసిగిపోయిన రైతన్నలే స్వయంగా కట్టెలను ఉపయోగించి తాత్కాలిక వంతెనను ఏర్పాటు చేసుకున్నారు. పొలాలకు వెళ్లడమే కాకుండా, పండించిన పంట దిగుబడులను ఇంటికి లేదా మార్కెట్‌కు తరలించడానికి నానా తంటాలు పడాల్సి వస్తోందని రైతులు తీవ్ర ఆవేద వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం చిగురాల్‌పల్లి గ్రామంలో అన్నదాతల ఆవేదన వర్ణనాతీతంగా మారింది. దశాబ్దాలు గడుస్తున్నా, ప్రభుత్వాలు మారుతున్నా తమ బతుకులు మాత్రం మారడం లేదని ఆ గ్రామ రైతులు కన్నీటిపర్యం తమవుతున్నారు. నిత్యం కష్టపడి పండించే పంటలను ఇళ్లకు చేర్చుకోవడానికి వారు పడుతున్న పాట్లు చూస్తే ఎవరికైనా కంటతడి పెట్టించక మానదు. చిగురాల్‌పల్లి శివారులోని పెద్ద వాగు ఆ ప్రాంత రైతుల పాలిట పెద్ద అడ్డంకిగా మారింది. పొలాలకు వెళ్లాలన్నా, తిరిగి ఇంటికి రావాలన్నా ఆ వాగును దాటాల్సిందే. అయితే, ఆ వాగుపై ఇప్పటివ రకు కనీసం చిన్న వంతెన కూడా నిర్మించకపోవడంతో రైతులు పడుతున్న నరకయాతన అంతాఇంతా కాదు. అధికా రులు, పాలకుల చుట్టూ ఏళ్ల తరబడి చెప్పుల రిగేలా తిరిగినా ఎవరి నుంచి ఎలాంటి స్పందనా కరువైంది. తమ గోడు పట్టించు కునే నాథుడే లేకపోవడంతో, విసిగిపోయిన రైతన్నలు చివరికి తమ ప్రాణాలను పణంగా పెట్టే సాహసానికి పూనుకున్నారు.ఎవరి సహాయం అందకపోవడంతో ఆ గ్రామానికి చెందిన రైతులంతా ఏకమై స్వయంగా రంగంలోకి దిగారు. ఎవరికి వారుగా చెట్లను నరికి, కట్టెలను పేర్చి వాగుపై ఒక తాత్కాలిక వంతెనను నిర్మించుకున్నారు. ప్రస్తుతం ఆ కట్టెల వంతెనే వారికి దిక్కయింది. పొలాలకు వెళ్లేటప్పుడు, పంట దిగుబడులను బండ్లపై లేదా నెత్తిమీద మోసుకొచ్చే టప్పుడు ఆ కట్టెల వంతెన ఎప్పుడు కూలిపోతుందోనని బిక్కుబిక్కుమం టూ రాకపోకలు సాగిస్తున్నారు.వర్షాకాలం వస్తే పరిస్థితి మరింత భయాన కంగా మారుతుంది. కొద్దిపాటి వర్షం కురిసి నా వాగు ఉప్పొంగి ప్రవహిస్తుంది. ఆ సమయంలో ఈ కట్టెల వంతెన క్షణాల్లో కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. అయినాసరే, కుటుంబ పోషణ కోసం, పొలం పనులు ఆగిపోకూడదనే ఉద్దేశంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని అదే కట్టెల దారి గుండా ప్రయాణిస్తున్నారు. ఏ చిన్న ప్రమాదం జరిగినా ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, స్థాని క ప్రజాప్రతినిధులు స్పందించి తమ కష్టాలను కళ్లారా చూడాలని చిగురాల్‌పల్లి రైతులు వేడుకుంటున్నారు. రాజకీయ హామీలు కాదు, తమ ప్రాణాలను కాపాడేలా ఆ పెద్ద వాగుపై తక్షణమే ఒక శాశ్వత వంతెనను నిర్మించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు. లేదంటే తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# సందని గడ్డ పాఠశాలలో ఘనంగా
# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కుల్కచర్ల, సెప్టెంబర్ 6 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలోని ఎస్సీ (డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్) కాలనీలోని సందని గడ్డ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పుంస్కరించుకుని పాఠశాలలో ఉత్సాహభరిత వాతావరణంలో ఈ వేడుకలు జరిగాయి. ?ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యమ్మ మాట్లాడుతూ.. విద్యార్థుల ఉజ్వల భవితను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కేవలం చదువు మాత్రమే కాకుండా విద్యార్థులలో నైతిక విలువలను, మంచి సంస్కారాన్ని పెంపొందించాలని సూచించారు. విద్యార్థులు గురువుల మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించి, ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. సమాజంలో మంచి పౌరులుగా ఎదిగి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రాజా గౌడ్, శేఖర్, విద్యార్థిని విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

# పరిగిలో అట్టహాసంగా
# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**?పరిగి, సెప్టెంబర్ 6 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** పరిగి పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు రెండో రోజు ఘనంగా, కన్నుల పండువగా ముగిశాయి. పరిగి పిఏసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి పంతులు ఆధ్వర్యంలో మరియు పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ పర్యవేక్షణలో ఈ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రెండో రోజు ఉత్సవాల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో ఉట్టి పూజా కార్యక్రమాలు, ఉల్లాసంగా పెరుగు వసంతం వేడుకలను జరిపారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తుల కోసం ప్రత్యే కంగా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పరిగి పట్టణానికి చెందిన అశేష జనవాహిని ఈ వేడుకల్లో భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని కృతార్థు లయ్యారు.

ఈ కార్యక్రమంలో పట్ట ణ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మండల అధ్య క్షులు వెంకట్ రాములు, రఘు మోహన్ రెడ్డి, లాల్ కృష్ణ ప్రసాద్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాజ పుల్లారెడ్డి, చంద్రయ్య, చిన్న నర్సిం హులు, దండు అశోక్, ఎక్స్ కౌన్సిలర్ మల్లేష్, జరూపుల శ్రీనివాస్, రాధాకృష్ణారెడ్డి, ఆంజనేయులు, గణేష్, నివాచారి, శ్రీనివాస్ రెడ్డి, పూజారి సంపద పంతులు, మహిళా నాయకులు సురేఖ, పావని, లక్ష్మి తదితరు లతో పాటు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ దగాకోరు
# హామీల జాబితా ఎటు పోయింది

- విద్యార్థులను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..
- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ భారీ నిరసన...
- ప్రభుత్వ తీరుపై మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ధ్వజం







**పరిగి, సెప్టెంబర్ 6 ( తెలంగాణ డైలి న్యూస్ ):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా విద్యార్థులు, యువత సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పరిగి పట్టణంలో కొడంగల్ చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు శనివారం కరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఆకాశమే హద్దుగా హామీలు గుప్పించిన కాంగ్రెస్ నాయకులు, నేడు వాటి అమలును గాలికొదిలేశారని విమర్శించారు. అధికారంలోకి రాగానే అన్ని వర్గాలను ఆదుకుంటామని చెప్పి, ఇప్పుడు మోసపూరిత వైఖరి అవలంబి స్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ?యువతను, విద్యార్థులను నమ్మించి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేడు తాము ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని కొప్పుల మహేష్ రెడ్డి దుయ్యబట్టారు. ?చదువుకుంటున్న పేద విద్యార్థులకు అందాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా వారి భవిష్యత్తును ప్రభుత్వం అగమ్యగోచరంగా మారుస్తోందని మండిపడ్డారు.ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ప్రతి నెలా క్రమం తప్పకుండా ఇస్తామన్న నిరుద్యోగ భృతి ఏమైందని సూటిగా ప్రశ్నించారు. ఆడబిడ్డలకు, విద్యార్థినులకు ఉచితంగా స్కూటీలు ఇస్తామని చెప్పి ఇప్పుడు ఆ హామీని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. నిరుద్యోగ యువతను మోసం చేసేలా మెగా డీఎస్సీ మరియు జాబ్ క్యాలెండర్ ప్రకటనల పేరుతో కాలయాపన చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అధికారంలోకి వస్తే ఏకకాలంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పెద్దలు, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని ధ్వజమెత్తారు. ?విద్యార్థుల హక్కుల కోసం, ప్రభుత్వం ఇచ్చిన హామీలను సాధించే వరకు పోరాడుతామని కొప్పుల మహేష్ రెడ్డి స్పష్టం చేశారు.

ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి – విద్యార్థులు ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యా రంగాన్ని గాలికొదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిధులు విడుదల కాక కాలెజీల నుండి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, ఆర్థిక ఇబ్బందుల వల్ల తమ చదువులు అర్ధాంతరంగా ఆగిపోతున్నాయని వాపోయారు. సర్కారు నిర్లక్ష్యం కారణంగా పేద విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసిలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, ఏఎంసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, రైతు బంధు సమన్వయ అధ్యక్షులు, ఎంపీటీసిలు, కౌన్సిలర్లు, యూత్ అధ్యక్షులు, పీఏసీఎస్ డైరెక్టర్లు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే బీఆర్ఎస్ సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, మైనారిటీ, గిరిజన సోదరులు, మహిళా నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర అమూల్యం ప్రిన్సిపల్ అర్షద్





- ఘనంగా కాకతీయ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**దోమ, సెప్టెంబర్ 6 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని దిర్సపల్లి గ్రామంలో గల కాకతీయ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని పాఠశాల ప్రధానో పాధ్యాయులు (ప్రిన్సిపల్) అర్షద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అర్షద్ మాట్లాడుతూ... సమాజంలో ఉపాధ్యాయుని స్థానం అత్యంత ప్రత్యేకమైనదని కొనియాడారు. సమాజంలోని ప్రతి వృత్తిని, ఎంతో మంది భావి పౌరులను తీర్చిదిద్దే గొప్ప బాధ్యత గురువులదేనని తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి అందించిన సేవలను, విద్యా రంగం కోసం ఆయన పడిన కృషిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, షాహిన్, శిరీష, కవిత, భార్గవి, శ్రావణి, లావణ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను
# బాధితునికి అప్పగించిన పోలీసులు

**నవాబుపేట, సెప్టెంబర్ 6 ( తెలంగాణ డైలి న్యూస్ )** మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండల కేంద్రానికి చెందిన వడ్ల నరేశ్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై మహబూబ్ నగర్ వెళుతుండగా మార్గమధ్యంలో తన చరవాణిని పోగొట్టుకున్నారు. బాధితుడు వెంటనే నవాబుపేట పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.దీనిపై స్పందించిన నవాబుపేట పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గాలింపు చర్యలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రత్యేక చరవాణి గుర్తింపు వ్యవస్థ ద్వారా శంషాబాద్ ప్రాంతంలో ఉన్న ఆ చరవాణిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.






అనంతరం పోలీస్ స్టేషన్‌లో బాధితునికి ఆ చరవాణిని సురక్షితంగా అందజేశారు. ?ఈ సందర్భంగా ఎస్సై నరేందర్ మాట్లాడుతూ, ప్రజలు ఎవరైనా తమ చరవాణులు పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వెంటనే సంబంధిత కేంద్ర ప్రభుత్వ అంతర్జాల పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసుకోవాలని సూచించారు.

తద్వారా వాటిని సులభంగా గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. పోగొట్టుకున్న ఫోన్ తిరిగి దక్కడంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సత్యసాయి సేవా మందిరంలో
# ఘనంగా గురుపూజ దినోత్సవం

- ఈశ్వరయ్య గౌడ్ దంపతులను ఘన సన్మానం

**గండీడ్, సెప్టెంబర్ 6 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** గురుపూజ దినోత్సవం సందర్భంగా వెన్నాచేడు సత్యసాయి సేవా మందిరంలో ఒక అద్భుతమైన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా మండల మాజీ వైస్ ఎంపీపీ చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ ఈశ్వరయ్య గౌడ్ తన గురువులను ఘనంగా సన్మానించారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి మార్గదర్శనం చేసిన గురువుల సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు.గురువుల పట్ల తమకు



ఉన్న భక్తి ప్రపత్తులను చాటుకుంటూ వారిని శాలువాలతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. అదే సమయంలో, సమా జానికి మరియు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు ఈశ్వరయ్య గౌడ్ అందిస్తున్న సేవలను అందరూ కొనియాడారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని గురువులు అందరూ కలిసి ఈశ్వరయ్య గౌడ్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలో భాగంగా వారి దంపతులకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చిత్రపటాన్ని ప్రేమపూర్వకంగా అందజేశారు. సత్యసాయి సేవా మందిరంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తులందరినీ ఎంతగానో ఆకటుకుంది మరియు ఆనందాన్ని కలిగించింది. గురు శిష్యుల బంధం ఎంత గొప్పదో చాటి చెప్పేలా ఈ సన్మాన వేడుక అత్యంత నిరాడంబరంగా ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, సేవా సంస్థల ప్రతినిధులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# మాజీ ఎమ్మెల్యేను తరలిస్తున్న పోలీస్ వాహనంలో డీజిల్ కల్లాస్

- సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్ లో ఘటన
- గంటపాటు నిలిచిన వాహనాల రాకపోకలు



**దౌల్తాబాద్, సెప్టెంబర్ 6 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** ?విద్యార్థి గర్జనకు వెళ్తుండగా మాజీ ఎమ్మెల్యే అడ్డుకోలు ?అర్ధాంతంగా ఆగిపోయిన పోలీస్ బండి.. శ్రమించిన బీఆర్ఎస్ కార్యకర్తలు, కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనకు ఇది అద్దం పడుతోందన్న విమర్శలు ?కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, 1000 రోజుల విఫల పాలనను నిరసిస్తూ దౌల్తాబాద్ మండల కేంద్రంలో తలపెట్టిన "విద్యార్థి గర్జన" కార్యక్రమం ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ సభకు బయలుదేరిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని బొంరాస్‌పేట్ సమీపంలో పోలీసులు ఎటువంటి ముందస్తు హక్కులూ లేకుండా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ వాహనంలో బలవంతంగా తరలించే ప్రయత్నం చేశారు. నాటకీయ పరిణామాలు.. అంబులెన్స్ రాకతో ఆగిన వాహనం ప్రజాస్వామ్య వాణిని అణచివేయాల ని చూసిన పోలీసుల అత్యారతకు ప్రకృతి కూడా షాకిచ్చినట్లుంది. మాజీ ఎమ్మెల్యేను తరలిస్తున్న ఆ పోలీస్ వాహనంలో హఠాత్తుగా డీజిల్ అయిపోవడం గమనార్హం. సరిగ్గా అదే సమయంలో అత్యవసర చికిత్స కోసం ఒక గర్భిణీతో వస్తున్న అంబులెన్స్ అటుగా రావడంతో, ఆ పోలీసు వాహనం రోడ్డుపై ఆగిపోవడం వల్ల అంబులెన్స్ అక్కడే ఆగిపోవాల్సి వచ్చింది. బీఆర్ఎస్ శ్రేణుల మానవత్వం.. కానీ పోలీసుల వైఫల్యంపై విమర్శలు అంబులెన్స్‌కు దారి ఇవ్వాల్సిన పరిస్థితిలో, రోడ్డుపై ఆగిపోయిన పోలీస్ వాహనాన్ని చూసి చలించిన బీఆర్ఎస్ కార్యకర్తలు మానవత్వంతో ముందుకు కదిలారు. స్వయంగా వారే ఆ పోలీస్ వాహనాన్ని పక్కకు నెట్టి అంబులెన్స్‌కు మార్గం సుగమం చేశారు. అనంతరం పక్క గ్రామం నుంచి డీజిల్ తెచ్చి పోసినప్పటికీ, వాహనం ఎంతకీ స్టార్ట్ కాకపోవడంతో... చివరకు బీఆర్ఎస్ కార్యకర్తలే వాహనాన్ని తోసి స్టార్ట్ చేయాల్సి వచ్చింది. ప్రతిపక్ష గొంతు నొక్కడానికి వందల మంది పోలీసులను మోహరించి, అరెస్టులు చేసే ప్రభుత్వానికి కనీసం బండ్లలో డీజిల్ కొట్టించు కునే ఆర్థిక స్థోమత కూడా లేదా" అంటూ స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా మండిపడుతున్నారు.

ప్రజా సమ స్యలపై ప్రశ్నిస్తున్న నేతలను అణచివే యడమే లక్ష్యంగా పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డి సర్కార్ పాలనలో, చివరకు పోలీసు వాహ నాలకు కూడా ఇంధనం లేక పోవడం కాంగ్రెస్ పత˘నావస్థకు, పరిపాలనా వైఫల్యానికి పరా కాష్టగా నిలుస్తోందని ఈ ఘటన రాజకీయ వర్గా ల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

### ఆర్టీసీ భూములను ఇందిరమ్మ ఇండ్లకు ఎలా ఇస్తారు
### ప్రభుత్వానికి ఎంప్లాయిస్ యూనియన్ లేఖ




**హైదరాబాద్, ?**ఆర్టీసీ స్థలాలు సంస్థ, కార్మికుల సంక్షేమం కోసం ఉపయోగించ కుండా ఇందిరమ్మ ఇండ్లకు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంప్లా యీస్ యూనియన్ శనివారం లేఖ రాసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ స్థలాలను కబళించాలని చూస్తున్నదని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ బాబు, ఈదురు వెంకన్న మండి పడ్డారు.ప్రపంచ పటాలు పరిశీలించండిఅనేక ప్రభుత్వ భూములు ఖాళీగా ఉన్నప్పటికీ, ఆర్టీసీ స్థలాలపై కాంగ్రెస్ ప్రభుత్వ డేగ చూపు పడిందని విమర్శించారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం కాలేదని, ఆస్తులన్నీ కార్పొరేషన్‌కు చెందినవే తప్ప, ప్రభుత్వానికి చెందినవి కావని అన్నారు.ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఉన్నటు వంటి ఈ ఆస్తులను ధారాదత్తం చేయటంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆర్టీసీలోనే ఇండ్లు లేని అనేకమంది పేద ఉద్యోగులు ఉన్నారని, అలాంటి ఉద్యోగులకు ఆర్టీసీ స్థలా ల్లో ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని, సంస్థ అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల కోసం భూములను ఉపయోగించాలని సూచి ంచారు. ఆర్టీసీ ఆస్తులను కబళించాలని చూస్తే యూనియన్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు.

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు



**పరిగి, సెప్టెంబర్ 6 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** పరిగి మండల కేంద్రంలోని మండల విద్య వనరుల కేంద్రంలో పి.ఆర్.టి.యు. మండల శాఖ ఆధ్వర్యంలో భారతదేశ ప్రథమ ఉపరాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 139 వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా పి.ఆర్.టి.యు. అధ్యక్షులు కడియాల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దోమ అమర్నాథ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు నిరంతరం పాటుపడాలని కోరారు. ఉపాధ్యాయ వృత్తి సమాజానికి మార్గదర్శనం చేసే విధంగా ఉండాలని, ప్రతి ఉపాధ్యాయుడు ఇందుకోసం ప్రత్యేక కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ లోకం సమాజ నిర్మాతగా విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. గురు శిష్య సంబంధాల గొప్పతనాన్ని కాపాడుకుంటూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించేందుకు ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు. పరిగి మండల శాఖ అధ్యక్షులు మంచనపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డి. మనోహర్, గౌరవ అధ్యక్షులు ఉస్మాన్ అలీ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామాంజనేయులు, ఎస్. వెంకటయ్య, బాల్ రాజు, కె. శ్రీశైలం, బుగ్గయ్య, రాకేష్, జిల్లా నాయకులు నిరంజన్ రెడ్డి, శివప్రసాద్, బాబ్యా నాయక్, మండల అసోసియేట్ అధ్యక్షులు అనిల్, కార్యదర్శి రమేష్, వెంకట్ ప్రసాద్, శ్రీనివాస్, భీమయ్య, శ్రీశైలం, రమేష్, అశోక్ తదితరులు,పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ లో బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు

- అక్రమ అరెస్టును ఖండించిన మాజీ జెడ్పీటీసి మహిపాల్ ముదిరాజ్



**దౌల్తాబాద్, సెప్టెంబర్ 6 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దౌల్తాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో యువత శాంతియుతంగా ధర్నా నిర్వహించింది. ఈ శాంతియుత నిరసనను భగ్నం చేస్తూ పోలీసులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను బలవంతంగా అరెస్ట్ చేసి బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్ మాజీ జెడ్పీటిసి మహిపాల్ ముదిరాజ్, అక్రమ అరెస్టులను ఖండిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం, జాబ్ క్యాలెండర్ హామీని విస్మరించడం, యూ త్ డిక్లరేషన్‌ను అమలు చేయడంలో ప్రభు త్వం విఫలమైందని ఆరోపించారు. "అధికా రంలోకి రాకముందు యువతను నమ్మించేందుకు మోసపోయిన మాటలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ, నేడు హామీలను గాలికొదిలేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ లేక విద్యార్థులు రోడ్డున పడుతుంటే, జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ, పోలీసులను అడ్డుపెట్టి అరెస్టులు చేయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పతనం త్వరలోనే ఖాయమన్నారు. యువతకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం ఆగదు" అని ఘాటుగా విమర్శించారు.?ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి మహిపాల్ ముదిరాజ్‌తో పాటు సర్పంచులు సంతోష్ కుమార్, బాలరాజ్, వెంకటేష్, మైపాల్, అశోక్, చెన్నకేశవులు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అక్రమ అరెస్టులను ఖండిస్తూ, యువతకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు పోరుబాట వీడేది లేదని బీఆర్ఎస్ శ్రేణులు స్పష్టం చేశాయి

# పరిగి లో రెచ్చిపోతున్న మెడికల్ మాఫియా

- మైనర్ పిల్లలతో మందులు విక్రయిస్తున్న పరిస్థితి..
- తెలిసి తెలియని మందులు ఇచ్చి ప్రజల ప్రాణంతో చెలగటం
- ఇంత జరుగుతున్నా స్పందించని జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్..
- తక్షణమే జిల్లా అధికారులు స్పందించాలి..



పరిగి లో రెచ్చిపోతున్న మెడికల్ మాఫియా...



**పరిగి, సెప్టెంబర్ 6 ( తెలంగాణ దైలి న్యూస్ ):** ప్రాణాలను పణంగా పెడుతున్న వైద్య రంగం గుప్పిట్లో ప్రాణం పెట్టి డాక్టర్ దగ్గరికి వెళ్తే, ఆ డాక్టరే నకిలీ అయితే? రోగం తగ్గాలని మెడికల్ షాప్‌లో మందుబిళ్ల కొంటే, ఆ మందే విషమైతే" ఇదీ నేడు వికారాబాద్ జిల్లాలోని వైద్య రంగం దుస్థితి. ఒకవైపు ప్రాణాలు తీస్తున్న నకిలీ మందుల మాఫియా చెలరేగిపోతుంటే, మరోవైపు డిగ్రీ పట్టా లేకపోయి నా కౌంటర్ వెనుక కూర్చుని రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ ఫార్మసిస్టుల దందా అంతకంతకూ హెచ్చువుతోంది. అమాయక ప్రజల ఆరోగ్యంతో సాగుతున్న ఈ ముమ్మర చెలగాటం వెనుక అసలు నిజమేంటి జిల్లాలో అసలేం జరుగుతోంది? ఈ ప్రత్యేక కథనంలో తెలుసుకుందాం.

**పరిగిలో దారుణం మైనర్ చేతికి మందుల బాధ్యత..**
వికారాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ప్రధాన పట్టణాల్లో ఒకటైన పరిగిలో ఇటీవల వెలుగు చూసిన ఒక ఘటన వైద్య రంగాన్ని నివ్వెరపరిచింది. పరిగి పట్టణంలోని ఓ మెడికల్ షాప్‌లో కనీస అవగాహన లేని ఒక మైనర్ బాలుడితో మందులు విక్రయిస్తున్న వైనం ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఫార్మసీ చట్టం ప్రకారం మెడికల్ షాప్‌లో అర్హత కలిగిన రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ మాత్రమే ఉండి మందులు ఇవ్వాలి. కానీ ఇక్కడ నిబంధనలను పూర్తిగా గాలికి వదిలేశారు. ఏ మందు ఏ రోగానికి పనిచేస్తుంది, ఏ మోతాదులో ఇవ్వాలి అనే కనీస జ్ఞానం లేని మైనర్లు కౌంటర్ వెనుక కూర్చుని ప్రిస్క్రిప్షన్లు చదువుతూ మందులు ఇస్తుంటే రోగుల పరిస్థితి ఎంత ప్రమాదకరంగా మారుతుందో ఊహించవచ్చు. తప్పుడు మందులు లేదా కాలం చెల్లిన మందులు ఇచ్చే ప్రమాదం ఉన్నప్పటికీ, షాప్ యజమానులు కేవలం లాభాపేక్షతోనే ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారు.

**నకిలీ మందుల మాఫియా పట్ల అధికారుల జాప్యం..**
వైద్య రంగంలో మరో పెద్ద భూతం నకిలీ మందుల మాఫియా. అసలైన మందుల కంపెనీల లోగోలు, పేర్లతో మార్కెట్లోకి నకిలీ మందులను చొప్పిస్తున్నారు. తక్కువ ఖర్చు - ఎక్కువ లాభం: ఎలాంటి క్రియాశీలక ఔషధ విలువలు లేని పిండి పదార్థాలతో లేదా హానికారక రసాయనాలతో ఈ నకిలీ మందులను తయారు చేస్తున్నారు. వీటిని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న కొందరు అక్రమ మెడికల్ షాప్ యజమానులు, రోగులకు అసలు ధరకే అంటగడుతు న్నారు. ఈ నకిలీ మందులు వాడటం వల్ల రోగులకు రావాల్సిన నయం కాకపోగా, కిడ్నీలు, కాలేయం దెబ్బతిని ప్రాణాలకే ముప్పు వాటిల్లుతోంది.

**డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉన్నారా లేక - మామూళ్ల మత్తులో జోగుతున్నారా**
జిల్లాలో ఇన్ని అక్రమాలు జరుగుతున్నా, నకిలీ మెడికల్ షాపులు పుట్టగొడుగులా పుట్టుకొస్తున్నా, బాధ్యత గల అధికారుల నుంచి మాత్రం ఎలాంటి స్పందనా లేదు. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న ఈ తతంగాన్ని చూస్తూ కూడా సంబంధిత శాఖలు మౌనం వహించడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలో డ్రగ్ ఇన్స్పెక్టర్ అసలు ఉన్నాడా లేదా ఉంటే ఏం చేస్తున్నాడు అనే ప్రశ్నలు ప్రజల నుంచి గట్టిగా వినిపిస్తున్నాయి.

**ఆరోపణల సుడిగుండంలో యంత్రాంగం:**
నెలవారీ మామూళ్ల మత్తులో జోగుతూ, తనిఖీలు చేయాల్సిన అధికారులే అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. అప్పుడప్పుడు నామమాత్రపు తనిఖీలు చేసి చేతులు దులుపు కుంటున్నారే తప్ప, శాశ్వత నివారణ చర్యలు తీసుకోవడం లేదనేది ప్రజల ఆగ్రహం.

**నకిలీ డాక్టర్ల దందా... రోగుల నడ్డి విరుస్తున్న వైనం**
పల్లెటూర్ల నుంచి పట్టణాల వరకు జిల్లా వ్యాప్తంగా నకిలీ వైద్యుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. ఎలాంటి అధికారిక ఎంబీబీఎస్ లేదా బి.ఏ.ఎం.ఎస్ డిగ్రీలు లేకపోయినా, పక్కనే ఉన్న చిన్న చిన్న క్లినిక్ బోర్డులపై డాక్టర్ అనిపించుకుంటూ అమాయకులను మోసం చేస్తున్నారు. జ్వరం, దగ్గు, కడుపునొప్పి అని వస్తే చాలు, ప్రాథమిక పరీక్షలు చేయకుండానే భారీ మోతాదులో యాంటీబయోటిక్స్, సెలైన్లు ఎక్కించే స్తున్నారు. నకిలీ డాక్టర్ల వైద్యం వికటించి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు నిత్యం వెలుగుచూస్తూనే ఉన్నాయి. కొద్ది రోజులు వ్యాధిని అణచిపెట్టే ఇంజెక్షన్లు ఇచ్చి, రోగిని మరింత అనారోగ్య బారిన పడేలా చేస్తున్నారు. చిన్న జ్వారానికి కూడా వేల రూపాయలు బిల్లులు వేస్తూ అమాయక ప్రజల నడ్డి విరుస్తున్నారు.

**తక్షణమే జిల్లా అధికారులు స్పందించాలి..**
ఇప్పటికైనా వికారాబాద్ జిల్లా యంత్రాంగం, వైద్యాధికారులు, డ్రగ్ ఇన్స్పెక్టర్ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అనధికారికంగా నడుస్తున్న క్లినిక్‌లు, నకిలీ డాక్టర్లపై ఉక్కుపాదం మోపాలి.నిబంధనలు ఉల్లంఘించి మైన ర్లతో మందులు విక్రయిస్తున్న, నకిలీ మందులు అమ్ముతున్న మెడికల్ షాపుల లైసెన్స్‌లను రద్దు చేయాలి. ప్రజల ప్రాణాలను రక్షించేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు చేపట్టాలి. ?అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రాక్షస క్రీడకు అడ్డుకట్ట వేయకపోతే, భవిష్యత్తులో జిల్లా ప్రజలు మరింత మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. ప్రజా ఆరోగ్యం తో ముడిపడి ఉన్న అంశంపై జిల్లా కలెక్టర్ వైద్య శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## రాఘవపూర్‌లో ఘనంగా మొక్కలు నాటిన సర్పంచ్ స్రవంతి రామ్ చందర్





**పరిగి, సెప్టెంబర్ 6 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం వికారాబాద్ జిల్లా పరిగి మండలం రాఘవపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ స్రవంతి రామ్ చందర్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు సర్పంచ్ స్వయంగా పాల్గొని గ్రామంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ స్రవంతి రామ్ చందర్ మాట్లాడుతూ..గ్రామాన్ని హరిత గ్రనంగా తీర్చిదిద్దడమే మన అందరి ప్రధాన లక్ష్యం కావాలి. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి మొక్కలు నాటాలి. నాటిన ప్రతి మొక్కనూ మన బిడ్డలా సాకాలి. చెట్లు మనకు ప్రాణవాయువును అందించడంతోపాటు భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందిస్తాయి. అందుకే ప్రతి ఇంట్లోనూ మొక్కలు పెంచే సంస్కృతిని అలవర్చుకోవాలి," అని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రవి, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
## కౌన్సిలర్ ఆనెం సరిత ఆంజనేయులు





**పరిగి,సెప్టెంబర్ 6 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.. 14వ వార్డు కౌన్సిలర్ ఆనెం సరిత ఆంజనేయులు, ?ఈ సందర్భంగా కౌన్సిలర్ ఆనెం సరిత ఆంజనేయులు మాట్లాడుతూ..వార్డు ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే మా ప్రథమ ప్రాధాన్యత. గతంలో పలు కాలనీలలో వీధిదీపాలు లేక రాత్రి సమయాల్లో ప్రజలు, ముఖ్యంగా మహిళలు మరియు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు స్పందించి, అనంత రెడ్డి నగర్ కాలనీ, శివాలయం రోడ్డు, నిజాం కాలనీ, బహార్ పేట్ మరియు పోచమ్మ దేవాలయం ఎస్సీ కాలనీలలో నూతన విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయించడం జరిగింది. అలా గే, వార్డులో ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని, ప్రతి ఒక్కరూ స్థానిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలపై మరో భారం - కనీస ఆటో ఛార్జీ రూ.30కి పెంపు!

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఆటో ఛార్జీలను పెంచాలని అధికారుల కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ప్రతిపాదిత రేట్ల ప్రకారం మొదటి 1.6 కిలోమీటర్లకు కనీస ఛార్జీ రూ.30గానూ, ఆ తర్వాత ప్రతి కిలోమీటర్‌కు రూ.14గానూ నిర్ణయించింది. అలాగే నిమిషానికి 75 పైసల వెయిటింగ్ ఛార్జీ, రాత్రివేళ ప్రయాణానికి సాధారణ ఛార్జీపై 50 శాతం అదనపు ఛార్జీ (సర్? ఛార్జ్)ని విధించాలని కమిటీ సూచించింది. ఈ సిఫార్సులతో కూడిన నివేదికను రవాణా శాఖ కమిషనర్ డాక్టర్ కె.ఇలంబర్తి ఇటీవల ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిన తర్వాత ఛార్జీల పెంపునకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు జారీ కానున్నాయి.ఛార్జీల సవరణ కమిటీ ఏం చెప్పిందంటే? : తెలంగాణ రాష్ట్ర ఆటో, యాప్ ఆధారిత యూనియన్ల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) 14 డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 7 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఆగస్టు 23న జరిగిన సమావేశంలో 15 రోజుల్లోగా ప్రతిపాదనలు సమర్పిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో వారు సమ్మె పిలుపును ఉపసంహరించుకున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ ట్రాన్స్?పోర్ట్ కమిషనర్



సురేష్ రెడ్డి, ఎం?వీఐ శ్రీనివాస్, ఏఎం?వీఐలతో కూడిన బృందం తమ నివేదికను సమర్పించే ముందు కేరళ, ఢిల్లీ, కర్ణాటక (బెంగళూరు), మహారాష్ట్ర (ముంబయి)ల్లోని ఆటో ఛార్జీల విధానాలను అధ్యయనం చేసింది.12 ఏళ్లుగా ఛార్జీలు పెంచలేదు : ఇంధన ధరలు, బీమా, ఇతర నిర్వహణ ఖర్చుల వంటి వ్యయాల ఆధారంగానే ఛార్జీల పెంపు సిఫార్సు చేసినట్లు నివేదికలో కమిటీ పేర్కొంది. వాహన ధర రూ.2.55 లక్షలు, బ్యాంక్ రుణ సదుపాయం 70 శాతం, డ్రైవర్ నెలవారీ జీతం రూ.25 వేలు సగటున రోజువారీ ప్రయాణ దూరం 163.8 కి.మీ వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. ఆదాయాన్ని ఆర్జించే ప్రతి కిలోమీటర్‌కు నిర్వహణ వ్యయం రూ.13.53గా ఉంది. దీనివల్ల కిలోమీటర్‌కు రూ.14 ఛార్జీని సిఫార్సు చేశారు. గత 12 ఏళ్లుగా ఆటో ఛార్జీలలో ఎలాంటి మార్పు లేదని, ఇప్పుడు వాటిని పెంచాల్సిన అవసరం ఉందని అధికారుల కమిటీ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పేర్కొంది.ఆటో సంఘాల కార్మికుల ప్రధాన డిమాండ్లు ఈవీ ఆటోలను వెంటనే ఆర్టీసీ యాజమాన్యానికి అప్పగించే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి.

ఆటో, రవాణా రంగ కార్మికుల కోసం సంక్షేమ మండలిని ఏర్పాటు చేయాలి.

ధరల పెరుగుదలకు ఆటో మీటర్ ఛార్జీలను పెంచాలి.ఓలా, ఊబర్, ర్యాపిడో వంటి వాటికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఒక కొత్త యాప్‌ను తీసుకురావాలి.ఓలా,, ర్యాపి డోల ద్వారా అక్రమంగా నడుస్తున్న ద్విచక్ర వాహనాలపై నిషేధం విధించాలి.ఆటో డ్రైవర్లకు ఏటా రూ.12,000 ఆర్థిక సహాయం అందించాలి. ఆటో డ్రైవర్లకు ఈ-చలాన్ జరిమానాల నుంచి మినహాయింపు ఇవ్వాలి.హైదరాబాద్ నగరంలో అక్రమంగా తిరుగుతున్న ఇతర జిల్లాల ఆటోలపై నిషేధం విధించాలి.వాహన్ సారథి పోర్టల్‌లో ఆటో డ్రైవింగ్ లైసెన్స్ కేటగిరీని యథాతథంగా కొనసాగించాలి.జీవో నంబర్? 60 ప్రకారం రవాణా వాహనాలకు తప్పనిసరి చేసిన రేడియం స్టిక్కర్ల నిబంధన నుంచి ఆటోలకు మినహాయింపు ఇవ్వాలి.

# ప్రజల ఆస్తులను నిషేధిత జాబితా నుంచి తీసేయాల్సిందే

**సంగారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 5:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని సింఫనీ పార్క్ హోమ్స్ కాలనీలో 22ఏ పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు హాజరయ్యారు. సింఫనీ పార్క్ హోమ్స్‌కు సంబంధించిన 15వందల ఇళ్లను నిషేధిత జాబితాలో పెట్టడంపై కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ ప్రజల పక్షాన పోరాటం చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. పఠాన్‌చెరులో 55 ఎకరాల్లో ప్రభుత్వ శాఖల అనుమతులతో సింఫనీ హోమ్స్ నిర్మాణం జరిగిందని ఎంపీ తెలిపారు.రూపాయి రూపాయి కూడబెట్టి, లోన్లు తీసుకుని



నిర్మించుకున్న ఇళ్లను రాత్రికి రాత్రి 22 ఏ నిషేధిత జాబితాలో చేర్చడం బాధాకరమని ఎంపీ అన్నారు. 12 ఏళ్ల క్రితం నిర్మాణం జరిగిన కాలనీని ఎలా నిషేధిత జాబితాలో చేరుస్తారని ప్రశ్నించారు. ఎవరు దరఖాస్తు చేశారని 22 ఏ జాబితా నుంచి రేవంత్ రెడ్డి ఇల్లు తొలగించారని నిలదీశారు. అదే తరహాలో ప్రజల ఆస్తులను నిషేధిత జాబితా నుంచి తీసివేయాలని డిమాండ్ చేశారు. తప్పు జరిగిందని రెవెన్యూ మంత్రి క్షమాపణ చెబితే సరిపోదని... జరిగిన తప్పును సరిదిద్దాలని సూచించారు. 22 ఏ జాబితాలో తప్పులకు బాధ్యులైన అధికారులను ప్రభుత్వం శిక్షించాలని ఎంపీ రఘునందన్ డిమాండ్ చేశారు.

# రేవంత్ రెడ్డి వాహనంలో డీజిల్ అయిపోయింది'.. పోలీస్ జీప్‌ను తోసిన బీఆర్ఎస్ కార్యకర్తలు..



**వికారాబాద్ జిల్లా :** కాంగ్రెస్ 1000 రోజుల విఫలపాలనపై రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ విఫల పాలనను ప్రజలకు తెలియజేయడంలో భాగంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలో బీఆర్ఎస్ ధర్నాకు వెళుండగా పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే పట్నం నరేందర్ రెడ్డిని తీసుకెళున్న వాహనంలో సడెన్‌గా డీజిల్ అయిపోవడంతో అక్కడే నిలిచిపోయింది. దీంతో కాంగ్రెస్ సర్కార్ పాలనలో పోలీసుల పరిస్థితి ఎలా ఉందో చూడండి అంటూ బీఆర్ఎస్ శ్రేణులు తమదైన డైలాగ్స్ వర్షం కురిపించారు. సీఎం సొంత నియోజకవర్గంలో డీజిల్ లేదు.. రేవంత్ రెడ్డి వాహనంలో డీజిల్ అయిపోయింది.. రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో పోలీసుల బండ్లకే దిక్కులేదు.. డొక్కు బండ్లు పట్టుకొస్తే రోడ్డు మొత్తం జామ్ అయింది.. ఓ గర్భిణీని అంబులెన్స్‌లో తీసుకువస్తుంటే ఈ పోలీసు వాహనం అడ్డుగా ఉండటంతో ఎమర్జెన్సీ వెహికల్ నిలిచిపోయిందని ఓ కార్యకర్త చెబుతుండటం వీడియోలో చూడొచ్చు.బీఆర్ఎస్ కార్యకర్తలంతా కలిసి డీజిల్ లేక ఆగిపోయిన ఆ పోలీస్ వాహనాన్ని ముందు తోసి అంబులెన్స్ వెళ్లేందుకు మార్గం సుగమం చేశారు.

# చట్టబద్ధ దత్తత ప్రక్రియ తప్పనిసరి

**హైదరాబాద్ :** రాష్ట్రంలో బాలల సంరక్షణ కేంద్రాలు, సంక్షేమం, పునరావాసా నికి సంబంధించిన వ్యవస్థల పనితీరుకు సంబంధించిన వివరాలపై హైకోర్టు ఆరా తీసింది. అక్రమ దత్తతకు సంబంధించిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా చట్టబద్ధ దత్తత ప్రక్రియ తప్పనిసరని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. 2 మాసాల నుంచి మూడేళ్ల వయసున్న చిన్నారులు అక్రమ దత్తతకు గురైనట్లుగా ఆరోపణలతోపాటు నమోదైన ఎఫ్ఐఆర్‌లలో అసలైన తల్లిదండ్రులను గుర్తించడంలో పోలీసుల వైఫల్యాన్ని న్యాయస్థానం ప్రశ్నించింది. ఈ మేరకు డీఎన్ఏ శాంపిల్స్ సేకరణ వంటి శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలంటూ హోంశాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో వారంలోగా నివేదికను దాఖలు చేయాలని ఆదేశించింది.ఇదీ కేసు నేపథ్యం : 2023లో దత్తత తీసుకున్న ఓ చిన్నరిని పోలీసులు స్వాధీనం చేసుకుని స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు అప్పగించడాన్ని సవాల్ చేస్తూ నల్గొండ జిల్లా సూరారం మండలానికి చెందిన ఎం.వెంకన్న దంపతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. దీనిపై విచారించిన సింగిల్ జడ్జి రూల్స్?కు విరుద్ధంగా జరిగిన దత్తతను అనుమతించలేమంటూ పిటిషన్‌ను



కొట్టివేయడంతో వెంకన్న అప్పీల్ చేశారు.ఈనెల 29కి విచారణ వాయిదా : ఈ పిటిషన్?పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం మరోసారి విచారణ చేపట్టింది. మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రుతి ఓజా, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేందిర బోయిలు వర్చువల్?గా హాజరై సమాధానాలిచ్చారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి నివేదిక సమర్పించేందుకు సీనియర్ న్యాయవాది బి.మయూర్‌రెడ్డిని అమికస్ క్యూరీగా హైకోర్టు నియమిస్తూ విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.291 సంక్షేమ గృహాలున్నాయి : ఈ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం ప్రశ్నలకు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రుతి ఓజా సమాధానమిస్తూ అనాథలను గుర్తించి సాయం అందిస్తున్నామని తెలిపారు. అన్ని జిల్లాల్లో సీడబ్ల్యూసీ కమిటీలను 2 నెలల్లో పూర్తిచేస్తామని కోర్టుకు విన్నవించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 291 బాలల సంక్షేమ గృహాలుండగా, అందులో ప్రైవేటు ఆధ్వర్యంలో 231, ప్రభుత్వ ఆధ్వర్యంలో 60 నడుస్తున్నాయన్నారు. నేరాలకు పాల్పడిన, శిక్ష పడిన బాలల కోసం ప్రత్యేకంగా 35 సంరక్షణ కేంద్రాలున్నాయని శృతి ఓజా కోర్టుకు తెలిపారు.ప్రత్యేక దత్తత కేంద్రాలు 17 : ఆరేళ్లలోపు పిల్లల కోసం ప్రత్యేక దత్తత కేంద్రాలు 17 ఉన్నాయని శృతిఓజా వివరించారు. అనాథలుగా, ఎవరైనా అప్పగించడం ద్వారా దొరికిన చిన్నారులను సీడబ్ల్యూసీ ముందు హాజరుపరచి, ప్రత్యేక దత్తత కేంద్రాల్లో ఉంచుతామన్నారు. నిబంధనల ప్రకారం సామాజిక దర్యాప్తు జరిపించి దత్తతకు అర్హులైనవారి వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేస్తామని ఆమె న్యాయస్థానానికి వివరించారుపిల్లల సంక్షేమాన్ని శిశు సంక్షేమ శాఖ చూసుకుంటుందని, కేసుల్లో దర్యాప్తును మాత్రమే తాము చేపడతామంటూ హైకోర్టుకు శిఖాగోయల్ తెలిపారు. తమ శాఖలో ఎస్సీ, ఎస్టీ పిల్లల సంక్షేమాన్ని చూస్తామని విజయేందిర బోయి వివరించారు.

# ఉపాధ్యాయుల కంటతడి ఏ దేశానికి, ఏ రాష్ట్రానికి మంచిది కాదు

**హైదరాబాద్ :** ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన బండి సంజయ్‌ఉపాధ్యాయలు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌ఉపాధ్యాయుల కన్నీళ్లతో ఏ దేశం కానీ, రాష్ట్రం కానీ బాగుపడదని, ఈ పచ్చి నిజాన్ని కాంగ్రెస్ పాలకులు తక్షణమే గ్రహించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అర్ధాకలితో అలమటిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న గురువులందరికీ శుభాకాంక్షలు తెలిపుతున్నానని అన్నారు. రాష్ట్రంలో పీఆర్సీ అమలు కాకపోయినా, డీఏలు



ఇవ్వకపోయినా ఓర్పుతో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని కొనియాడారు. బడినే సర్వస్వంగా భావించి కొవ్వొత్తిలా కరిగిన రిటైర్డ్ టీచర్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక మలిసంధ్యలో ఆఫీసుల చుట్టూ కాళ్లకు చెప్పులరిగేలా తిరగడం అత్యంత విచారకరమన్నారు.స్వయంగా ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల కనీస సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోకపోవడం శోచనీయమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా గురువులకు ఉచిత హామీల పాఠాలు చెప్పడం మానేసి, వారి నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. టీచర్స్ డే రోజైనా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ ఇవ్వడమే ఉపాధ్యాయ లోకానికి ఇచ్చే నిజమైన గౌరవమని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధం



**నాగర్ కర్నూల్ :** రైతుల కరెంటు కట్ చేసి కష్టాలకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ సర్కార్ అధికారాన్ని కట్ చేసేందుకు రైతులు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల అసమర్ధ పాలనకు నిరసనగా నాగర్ కర్నూల్‌లో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు.స్థానిక వెలమ ఫంక్షన్ హాల్ నుంచి సబ్‌స్టేషన్ వరకు రైతులు, ట్రాక్టర్లతో భారీ నిరసన ర్యాలీని చేపట్టి హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ 24 గంటల ఉచిత విద్యుత్తు , సకాలంలో విత్తనాలు, ఎరువులు, రైతుబంధు, ప్రభుత్వ మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు వంటి బృహత్తర కార్యక్రమాలను రైతుల కోసం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఇచ్చిన వసతులు రేవంత్ రెడ్డి ఎందుకు ఇవ్వడని రైతులు ప్రశ్నిస్తున్నారన్నారు. తాము ఇంతకంటే గొప్పగా రేవంత్ రెడ్డి ఇస్తాడని నమ్మి మోసపోయామని రైతులు బాధపడుతున్నారని వెల్లడించారు.తెలగాణ రైతుల పాలిట శనిగా కాంగ్రెస్ సర్కార్ మారిందని దుయ్యబట్టారు. రైతులకు నీరు ఇవ్వకపోతే ఏ తంటా ఉండబోదని గ్రహించి కృష్ణ, గోదావరి నదులలో సమృద్ధిగా నీరు ఉన్న నీటిని ఎత్తిపోయడానికి చేసిన నిర్లక్ష్యమే నేడు తెలంగాణ రైతుల కొంప ముంచిందన్నారు.

# 3 నెలల ఉచిత బియ్యం పంపిణీ నేటితో ముగింపు

**హైదరాబాద్ :** రాష్ట్రంలో మూడు నెలల ఉచిత బియ్యం పంపిణీ ఇవాల్టితో ముగియనుంది. అర్హులైన రేషన్ కార్డుదారులు సాయంత్రం వరకూ బియ్యం తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ సూచించింది. అయితే ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ నత్తనడకన సాగుతోంది. ప్రింటింగ్ పూర్తయినా



స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీకి నోచుకోవడం లేదని లబ్ధిదారులు చెబుతున్నారు.రాష్ట్రంలో రేషన్ కార్డుదారులకు 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ నేటితో ముగియనుంది. దేశవ్యాప్తంగా గోదాముల్లో నిల్వలు పేరుకుపోవడం, సూపర్ ఎల్?నినో కారణంగా ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబరుకు సంబంధించి 3 నెలల రేషన్ బియ్యం ప్రభుత్వం ఒకేసారి పంపిణీ చేసింది. నెల రోజుల పాటు చౌక ధరల దుకాణాల వద్ద రద్దీ కనిపించింది. అయితే సాంకేతిక సమ స్యలు, కార్డుదారుల గందరగోళం వల్ల డీలర్లపై తీవ్ర ఒత్తిడి పెరగడంతో అధికారులు పంపిణీ గడు వును 5 రోజులు పొడిగించారు. ఈ గడువు ఇవాళ సాయంత్రంతో ముగుస్తుంది. లబ్ధిదారులు సాయంత్రంలోగా బియ్యం తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ సూచించింది.నిత్యవసరాలూ 'చౌక' గా ఇవ్వండి : 3 నెలల కోటా ఒకేసారి ఇవ్వడం వల్ల బియ్యం నిల్వ ఉండి, పురుగులు పట్టి పాడైపో తున్నాయని లబ్ధిదారులు అంటున్నారు. నెలనెలా రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతు న్నారు. అయితే నిత్యవసరాల ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో ప్రభుత్వం ఉప్పు, పప్పు, పంచదార, కారం, , గోధుమపిండి, వంట నూనె కూడా కోటాలోనే ఇవ్వాలని కోరుతున్నారు.

# రాజ్యాంగం కల్పించిన ఆ స్వేచ్ఛ ఇక ముస్లింలకు వర్తించదా?

సహారన్‌పుర్ కలెక్టరేట్‌లో మసీదు కూల్చివేత రాజ్యాంగ మత స్వేచ్ఛపై ఓవైసీ ప్రశ్న 1911 నాటి రికార్డులు ఉన్నాయన్న ఓవైసీ కోర్టు ఆదేశాలతో కూల్చివేత చేపట్టిన అధికారులు ఘటనతో ఉత్తర్‌ప్రదేశ్‌లో రాజకీయ దుమారం ఉత్తర్‌ప్రదేశ్‌లోని సహారన్‌పుర్ కలెక్టరేట్ ప్రాంగణంలోని మసీదు కూల్చివేతపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ తీవ్రంగా స్పందించారు. ముస్లింలకు రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ ఇక వర్తించదా? అని ప్రశ్నించారు. శనివారం తెల్లవారుజామున 5 గంటలకు మసీదును కూల్చివేసినట్లు తెలిపారు. మసీదు ఉనికిని నిరూపించే 1911 నాటి రికార్డులు కమిటీ వద్ద ఉన్నాయని ఓవైసీ చెప్పారు. శతాబ్దానికి పైగా అక్కడ ప్రార్థనలు జరుగుతున్నాయని తెలిపారు. ఇది 'వక్ఫ్ బై యూజర్' పరిధిలోకి వస్తుందని పేర్కొన్నారు.ఏళ్ల తరబడి అక్కడ ప్రార్థనలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పుడు ఆ భూమిపై హక్కు ఎలా కోరుతుందని ఓవైసీ ప్రశ్నించారు. "మసీదు ముందే ఉంది..



కలెక్టరేట్ ఆ తర్వాత వచ్చింది" అని వ్యాఖ్యానించారు. మసీదును కూల్చేందుకు బుల్డోజర్ ఉపయోగించడాన్ని తప్పుబట్టారు. "నా మత స్వేచ్ఛ మీ దయపై ఆధారపడి లేదు" అని స్పష్టం చేశారు.కోర్టు ఆదేశాల మేరకే కూల్చివేత చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మసీదును ప్రభుత్వ భూమిపై ఉన్న అక్రమ నిర్మాణంగా కోర్టు గతంలో ప్రకటించింది. ముస్లిం పక్షం దాఖలు చేసిన అప్పీల్‌ను జిల్లా న్యాయస్థానం శుక్రవారం తిరస్కరించింది. దీంతో శనివారం భారీ భద్రత మధ్య కూల్చివేత చేపట్టారు. ఈ ఘటనపై రాజకీయంగా దుమారం రేగింది. సహారన్‌పుర్ వెళ్లేందుకు సిద్ధమైన సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ఇక్రా హసన్‌ను పోలీసులు ఇంటి నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారని ఆమె వర్గం తెలిపింది. ఆమె నివాసం వద్ద భారీగా బలగాలను మోహరించారు. కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ కూడా కూల్చివేతను తప్పుబట్టారు. భూమి రికార్డులు, వక్ఫ్ బోర్డు అంశాలను ఆయన ప్రస్తావించారు. ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. ఈ పరిణామంతో పశ్చిమ ఉత్తర్‌ప్రదేశ్‌లో రాజకీయ వేడి మరింత పెరిగింది.

తెలంగాణ డైలీ న్యూస్
ప్రజల గుండె చప్పుడు
ఆదివారం, సెప్టెంబర్ 06, 2026



# అగార్కర్ పదవి ఊడిపోతోందా? బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ కావాలంటే ఉండాల్సిన అర్హతలు ఇవే




భారత క్రికెట్ జట్టు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం ముగింపునకు రావడంతో ఈ హాట్ సీట్ గురించి ప్రస్తుతం క్రీడా వర్గాల్లో తీవ్ర చర్చ నడుస్తోంది. అగార్కర్ తొలగింపుపై రకరకాల ప్రచారాలు జరుగుతున్న వేళ అసలు టీమిండియా సెలెక్షన్ కమిటీ బాస్ కావడం ఎలాగో, దానికి ఉండాల్సిన అర్హతలేంటో స్పష్టంగా తెలుసుకుందాం. ప్రస్తుత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం ముగుస్తుండటంతో క్రికెట్ ప్రపంచంలో అనేక ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల జరిగిన బీసీసీఐ రివ్యూ మీటింగులో అగార్కర్ భవిష్యత్తుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కార్యదర్శి దేవ్ జీత్ సైకియా తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న తొలగింపు వార్తలను బీసీసీఐ ఇంకా ధృవీకరించలేదు. 2027 వన్డే వరల్డ్ కప్ మరో ఏడాది మాత్రమే దూరంలో ఉండటంతో జట్టును ఎంపిక చేసే ప్రధాన ఎంపికదారుని పాత్ర అత్యంత కీలకంగా మారింది.చీఫ్ సెలెక్టర్ కావాలంటే ఉండాల్సిన కనీస అర్హతలుటీమిండియాను ఎంపిక చేసే సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ కావడానికి బీసీసీఐ కొన్ని కఠిన నిబంధనలను రూపొందించింది. ఎవరైనా ఈ పదవికి దరఖాస్తు చేసుకోవాలంటే కొన్ని ప్రాథమిక అర్హతలు తప్పనిసర, దేశవాళీ క్రికెట్లోని అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ తీసుకుని కనీసం 5 సంవత్సరాలు పూర్తై ఉండాలి. కనీసం 7 టెస్టు మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉండాలి. కనీసం 10 వన్డేలు, 20 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి ఉండాలి లేదా మొత్తంగా 30 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం కలిగి ఉండాలి. దరఖాస్తుదారు బీసీసీఐ కింద ఉన్న ఏ ఇతర కమిటీలోనూ మొత్తంగా 5 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం సభ్యుడిగా ఉండి ఉండకూడదు.అజిత్ అగార్కర్ ట్రాక్ రికార్డ్ ఇదేప్రస్తుత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ 2013 అక్టోబర్‌లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. రిటైర్ అయిన పదేళ్ల తర్వాత 2023లో బీసీసీఐ ఆయనను చీఫ్ సెలెక్టర్‌గా నియమించింది. టీమిండియా తరఫున 191 వన్డేలాడి 288 వికెట్లు

# భారత్, జపాన్ క్రికెట్ చరిత్రలోనే అపూర్వ ఘట్టం




బీసీసీఐ క్రీడాభిమానులకు ఒక ఊహించని సంచలన వార్త అందించింది. భారత్, జపాన్ పురుషుల జట్ల మధ్య సెప్టెంబర్ 22న ఒక చారిత్రాత్మక టి20 అంతర్జాతీయ మ్యాచ్ జరగనుంది. ఇరు దేశాల దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవం సందర్భంగా ఈ చారిత్రాత్మక మ్యాచ్?ను నిర్వహిస్తున్నారు. భారత క్రికెట్ చరిత్రలోనే ఇది ఒక నూతన అధ్యాయానికి నాంది కానుంది. జపాన్, భారత్ పురుషుల క్రికెట్ జట్లు అంతర్జాతీయ స్థాయిలో ఒక మ్యాచ్‌లో తలపడటం ఇదే తొలిసారి. ప్రపంచంలోనే అత్యంత పవర్ఫుల్ క్రికెట్ శక్తిగా వెలుగొందుతున్న టీమిండియా, ఇప్పుడిప్పుడే క్రికెట్ రంగంలో అడుగులు వేస్తున్న జపాన్ మధ్య జరిగే ఈ మ్యాచ్ సానో ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా జరగనుంది. తోచిగి ప్రావిన్స్‌లో ఉన్న ఈ స్టేడియంలో సెప్టెంబర్ 22న ఈ మ్యాచ్ నిర్వహించనున్నట్లు బిసిసిఐ అధికారికంగా వెల్లడించింది.

ఇరు దేశాల ప్రధానుల చొరవతో స్పోర్ట్ 75

భారత్, జపాన్ దేశాల మధ్య దౌత్య బంధం మొదలై 75 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ మ్యాచ్‌ను నిర్వహిస్తున్నారు. జపాన్ ప్రధాని సనా యె తకైచి, భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చల ఫలంగా రూపుదిద్దుకున్న స్పోర్ట్ 75 కార్యక్రమానికి ఇది తొలి పునాది. క్రీడల ద్వారా ఇరు దేశాల ప్రజల మధ్య సత్సంబంధాలను పెంపొందించడం ప్రధాన లక్ష్యం. 2036లో ఒలింపిక్స్, పారాలింపిక్స్ క్రీడలను నిర్వహించాలనే భారత్ ఆశయానికి జపాన్ సహకారం ఎంతగానో తోడ్పడనుంది.తూర్పు ఆసియాలో క్రికెట్ విస్తరణకు బీసీసీఐ అడుగులుఈ చారిత్రాత్మక సంఘటనపై బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జీత్ సైకియా స్పందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. జపాన్ వేదికగా రెండు దేశాల పురుషుల జట్లు టీ20 మ్యాచ్ ఆడటం క్రికెట్ ప్రపంచంలోనే అతిపెద్ద మలుపు అని ఆయన కొనియాడారు. భారత జట్టు సరికొత్త వేదికపై అడుగుపెట్టడం వల్ల తూర్పు ఆసియా ప్రాంతంలో క్రికెట్ ఆదరణ ఊపందుకుంటుందని, బీసీసీఐ ఈ అద్భుతమైన చొరవలో భాగస్వామి కావడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.

2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వాలని భారత్ పట్టుదలతో కృషి చేస్తోంది. జపాన్ వంటి క్రీడా రంగానికి పెద్దపీట వేసే దేశంతో పొత్తు పెట్టుకోవడం వల్ల మౌలిక సదుపాయాల అభివృద్ధి, నైపుణ్యాల మార్పిడి వేగవంతమవుతాయి. క్రికెట్ మ్యాచ్ ద్వారా మొదలవుతున్న ఈ భాగస్వామ్యం రాబోయే రోజుల్లో ఇతర క్రీడలకు విస్తరించి ఇరు దేశాల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేయనుంది.

# బుమ్రా ఫెయిల్ అయితే అతడే రీప్లేస్‌మెంట్




అఫ్గానిస్థాన్‌తో త్వరలో జరగబోయే మూడు టీ20ల సిరీస్‌కు జస్ప్రీత్ బుమ్రా ఎంపికైనప్పటికీ అతడు బరిలోకి దిగడంపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. బీసీసీఐ నిర్వహించే కీలక ఫిట్‌నెస్ పరీక్షలో కనుక బుమ్రా విఫలమైతే అతడి స్థానంలో యువ ఫాస్ట్ బౌలర్ ప్రిన్స్ యాదవ్‌ను జట్టులోకి తీసుకోవడానికి సెలెక్టర్లు సంచలన ప్లాన్ సిద్ధం చేశారు. భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా రీఎంట్రీ పై బీసీసీఐ అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. సెప్టెంబర్ 13 నుంచి ప్రారంభమయ్యే అఫ్గానిస్థాన్ టి20 సిరీస్‌తో పాటు రాబోయే ఆసియా క్రీడలను దృష్టిలో ఉంచుకుని వైద్య బృందం నివేదిక కోసం సెలెక్టర్లు ఎదురుచూస్తున్నారు. మెడికల్ టీమ్ ఇచ్చిన సమాచారం ప్రకారం బుమ్రా కోలుకున్నప్పటికీ, అసలు మ్యాచ్ తరహా ఒత్తిడిని తట్టుకోగలడో లేదో తెలుసుకోవడానికి ప్రత్యర్థి జట్లతో కాకుండా ప్రాక్టీస్ మ్యాచ్‌లలో పరిశీలించడం తప్పసరిగా మారింది.సీఓఈ ఆధ్వర్యంలో మ్యాచ్ సిమ్యులేషన్ టెస్ట్లెమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం జస్ప్రీత్ బుమ్రా, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణాలకు ఈ వారంలో స్పెషల్ మ్యాచ్ సిమ్యులేషన్ టెస్టులు నిర్వహించనున్నారు. ఢిల్లీలో టీమిండియా క్యాంప్‌లో చేరడానికి ముందే ఈ ప్రాక్టీస్ పోరు జరగనుంది. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జూజు) సెప్టెంబర్ 4 నుంచి 9 వరకు ఈ ప్రత్యేక మ్యాచ్‌లను షెడ్యూల్ చేసింది. ఇందులో బుమ్రా తన పూర్తి స్థాయి బౌలింగ్ సామర్థ్యాన్ని రుజువు చేసుకోవాల్సి ఉంటుంది.బ్యాకప్‌గా సిద్ధంగా ఉన్న ప్రిన్స్ యాదవ్ఒకవేళ బుమ్రా ఈ ఫిట్‌నెస్ పరీక్షలో విఫలమైతే అతడి స్థానంలో యంగ్ స్పీడ్‌స్టర్ ప్రిన్స్ యాదవ్‌ను మైదానంలోకి దించేందుకు సెలెక్టర్లు ఇప్పటికే పచ్చజెండా ఊపారు. జూలై 25న జింబాబ్వేపై జరిగిన రెండో టీ20 మ్యాచ్ సమయంలో ప్రిన్స్ యాదవ్ తొడ కండరాల గాయానికి గురయ్యాడు. ప్రస్తుతం అతడు పూర్తి ఫిట్‌నెస్ సాధించి బౌలింగ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. బుమ్రా అందుబాటులోకి రాకపోతే ప్రిన్స్ యాదవ్‌కు నేరుగా తుది జట్టులో అవకాశం దక్కనుంది.ఢిల్లీ వేదికగానే మూడు టీ20 పోరుఅఫ్గానిస్థాన్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ సెప్టెంబర్ 13న ఘనంగా ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లోని అన్ని మ్యాచ్‌లు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలోనే జరగడం విశేషం. స్వదేశంలో ఈ సిరీస్ ద్వారా ప్రధాన ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను పరీక్షించి ఆసియా క్రీడలకు బలమైన జట్టును సిద్ధం చేయాలని బోర్డు యోచిస్తోంది.

# బ్యాంకులు భారీగా తగ్గించి 'లోన్ సెటిల్‌మెంట్' ఎందుకు చేస్తాయో తెలుసా?




చాలా మంది బ్యాంకుల నుంచి గృహ రుణం, వ్యక్తగత రుణాలు తీసుకుంటారు. కానీ చాలా మంది సరైన సమయంలో చెల్లింపులు చేయరు. దీంతో బ్యాంకులు వసూలు చేసేందుకు పదేపదే ప్రయత్నాలు చేసినా క్లీయర్ చేయలేరు. పైగా నోటీసులు కూడా జారీ చేస్తుంటారు. కొన్నేళ్ల తర్వాత ఆ మొత్తాన్ని సెటిల్‌మెంట్ చేసుకుంటారు. లోన్ మొత్తంలో తక్కువ శాతంతో వసూలు చేసుకుని లోన్‌అకౌంట్‌ను క్లోజ్ చేసుకుంటాయి బ్యాంకులు. మరి ఇలా సెటిల్‌మెంట్ చేసుకుని మొత్తం బాకీ తీరిపోతుందా?సెటిల్‌మెంట్ అంటే ఏమిటి?లోన్ తీసుకున్న వ్యక్తి చెల్లించాల్సిన మొత్తం బకాయిలో కొంత భాగాన్ని మాత్రమే తీసుకుని రుణాన్ని ముగించేందుకు బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ అంగీకరించడాన్ని లోన్ సెటిల్‌మెంట్ అంటారు. రుణ పరిష్కారం అనేది ఒక ఒప్పందం, దీనిలో బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ, రుణగ్రహీత బకాయి ఉన్న రుణాన్ని, మొత్తం బకాయి మొత్తం కంటే తక్కువ మొత్తానికి మూసివేయడానికి అంగీకరిస్తుంది.రుణగ్రహీత తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి, బకాయి ఉన్న పూర్తి మొత్తాన్ని తిరిగి చెల్లించలేనప్పుడు, రుణదాత అసలు, వడ్డీ, జరిమానాలు లేదా ఇతర ఛార్జీలలో కొంత భాగాన్ని మాఫీ చేయడానికి అంగీకరించవచ్చు. అంగీకరించిన మొత్తాన్ని చెల్లించిన తర్వాత, సెటిల్‌మెంట్ నిబంధనల ప్రకారం ఖాతాను పరిష్కరించుకోవచ్చు. అయితే, సెటిల్‌మెంట్ అనేది రుణాన్ని పూర్తిగా తిరిగి చెల్లించడం కంటే భిన్నమైనది. ఇది రుణగ్రహీత క్రెడిట్ చరిత్రపై తీవ్రమైన పరిణామాలను కలిగిస్తుంది.బ్యాంకులు తక్కువ మొత్తాన్ని ఎందుకు తీసుకుంటాయి? మొదటి చూపులో భారీ బకాయి ఉన్నప్పుడు అందులో కొంత మొత్తాన్ని వదులుకోవడం బ్యాంకుకు నష్టంలా కనిపిస్తుంది. కానీ బ్యాంకులు దీర్ఘకాలిక రికవరీ ప్రక్రియను కూడా లెక్కలోకి తీసుకుంటాయి. రుణగ్రహీత నుంచి మొత్తం డబ్బు తిరిగి వచ్చే అవకాశం లేకపోతే, ఏళ్ల తరబడి కోర్టులు, నోటీసులు, రికవరీ ప్రక్రియల కోసం ప్రయత్నించడం కంటే ప్రస్తుతం కొంత మొత్తమైనా వసూలు చేసుకోవడం మంచిదని భావించవచ్చు. అంటే రూ.10 లక్షలు బకాయి ఉండి, మొత్తం రికవరీ అవుతుందనే నమ్మకం లేకపోతే ప్రస్తుతం రూ.6 లక్షలు వస్తున్నాయంటే బ్యాంకు ఆ ప్రతిపాదనను పరిశీలించే అవకాశం ఉంటుంది.

ఒక రుణగ్రహీత 90 రోజుల పాటు రుణ చెల్లింపును సకాలంలో చేయడంలో విఫలమైనప్పుడు, వర్తించే బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం ఆ రుణాన్ని సాధారణంగా నిరర్ధక ఆస్తిగా వర్గీకరిస్తారు. ఒకసారి రుణం నిరర్థక ఆస్తిగా మారిన తర్వాత దాని వసూలు మరింత అనిశ్చితంగా మారుతుంది. అందువల్ల అనిశ్చితమైన వసూలు కోసం సంవత్సరాల తరబడి వేచి ఉండటం కంటే, వెంటనే కొంత మొత్తాన్ని వసూలు చేసుకోవడమే మంచిదని బ్యాంకులు నిర్ణయించుకోవచ్చు.

# మళ్లీ తగ్గుముఖం పడుతున్న బంగారం, వెండి ధరలు..



ఆగస్టు చివరి వారంలో బంగారం ధరలు గరిష్ఠాల నుంచి దిగొచ్చింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ కఠిన వైఖరి, డాలర్, బాండ్ ఈల్డ్స్ బలపడటం, లాభాల స్వీకరణతో పసిడి అమ్మకాలు తగ్గాయి. ఆగస్టు 31 నుంచి ప్రారంభమయ్యే వారంలో బంగారం ధరలు ఏ దిశగా కదులుతాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.తాజాగా ధరలను చూస్తే తగ్గుముఖం పడుతున్నాయి. మంగళవారం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,56,760 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,43,690 వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే..2,9,900 వద్ద ట్రేడవుతోంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,56,910 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,43,840 వద్ద కొనసాగుతోంది.

ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,56,760 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,43,690 వద్ద కొనసాగుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,56,760 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,43,690 వద్ద కొనసాగుతోంది.కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,56,760 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,43,690 వద్ద కొనసాగుతోంది.

బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,56,760 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,43,690 వద్ద కొనసాగుతోంది.ఇక పసిడి ధరల పరుగుకు ఆగస్టు చివరి వారంలో బ్రేక్ పడింది. వరుసగా పెరిగి నెల గరిష్ఠాలకు చేరిన బంగారం.. వారం చివర్లో ఒక్కసారిగా తగ్గుముఖం పట్టింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ కఠిన వైఖరి, వడ్డీరేట్లపై మారిన అంచనాలు, డాలర్, అమెరికా బాండ్ ఈల్డ్స్ బలపడటం, భారీగా పెరిగిన ధరల నేపథ్యంలో పసిడిపై ప్రభావం చూపించాయి. అంతర్జాతీయ స్పాట్ గోల్డ్ కూడా గణనీయంగా తగ్గడంతో దేశీయ మార్కెట్‌లోనూ ప్రతికూల ప్రభావం కనిపించింది. దీంతో ఇప్పుడు అందరి చూపు ఆగస్టు 31 నుంచి ప్రారంభమయ్యే కొత్త వారంపైనే ఉంది. మరి పసిడి మళ్లీ పరుగులు తీస్తుందా..? లేక మరింత నేలచూపులు చూస్తుందా..? అనేది ఆసక్తికరంగా ఉంది.

# ఇంటి నుంచే వ్యాపారం.. కేంద్రం నుంచి అద్భుత పథకం.. రూ.10 లక్షలు మీ సొంతం..



మీరు ఏదైనా ఫుడ్ బిజినెస్ పెట్టాలనుకుంటున్నారా..? స్నాక్స్, స్వీట్స్, పాపడ్, పచ్చళ్లు, జ్యూస్‌లు లేదా ఇతర ఆహార పదార్థాలు అమ్మే చిన్న వ్యాపారం మొదలుపెట్టాలనుకుంటున్నారా..? మీకు ఆసక్తి ఉన్నా పెట్టుబడి కోసం నిధులు లేక ఆగపోయారా? అయితే మీకు శుభవార్త. కేంద్ర ప్రభుత్వం మీ వ్యాపారం ప్రారంభించడానికి లేదా వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు రూ.10 లక్షల వరకు సబ్సిడీ సదుపాయం కల్పిస్తోంది. ఇందుకోసం మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకాన్న అమలు చేస్తోంది. మీరు ఏదైనా ఫుడ్ బిజినెస్ లేదా ఫుడ్ ప్రాసెసింగ్ లాంటి వ్యాపారాలు మొదలుపెట్టాలనుకుంటే ఈ పథకం బాగా ఉపయోగపడుతుంది. చిన్న ఆహార వ్యాపారాలను ప్రోత్సహించేందుకు పథకం ఈ పథకం అమల్లోకి తెచ్చింది. ఈ పథకంలో ఎలా లబ్ది పొందాలి..? అర్హతలు ఏంటి? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.రూ.10 లక్షల వరకు సబ్సిడీప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి సంస్థల పథకం ఎప్పటినుంచో అమల్లో ఉంది. చిన్, అసంఘటిత ఆహార వ్యాపారాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ స?్కమ్ తీసుకొచ్చారు. ఈ పథకం కింద ఏదైనా చిన్న ఆహార పరిశ్రమ ఏర్పాటు చేసుకునేందుకు లేదా వ్యాపారం పెట్టాలనుకునేవారికి రూ.10 లక్షల సబ్సిడీ కేంద్రం అందిస్తోంది. ప్రాజెక్ట్ వ్యయంలో గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు సబ్సిడీ పొందవచ్చు. ఆర్థిక ఇబ్బందులు లేకుండా చిన్న వ్యాపారాలను నిర్వహించుకోవడంతో పాటు ఉత్పత్తి పెంచుకోడం, తమ ప్రొడక్ట్సను మార్కెటింగ్ చేసుకునేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయి.సబ్సిడీ ఎలా అందిస్తారు..?మీ వ్యాపారానికి సంబంధించి ఒక ప్రాజెక్టును సిద్ధం చేసి బ్యాంక్ నుంచి రుణం పొందవచ్చు. రుణంపై 35 శాతం వరకు రాయితీ పొందవచ్చు గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు సబ్సిడీ సదుపాయం ఉంటుంది. ఒకవేళ మీ ప్రాజెక్ట్ ఖర్చు రూ.10 లక్షలు అనుకుంటే రూ.3.5 లక్షల రాయితీ అందుతుంది. ప్రాజెక్ట్ వ్యయం ఎక్కువగా ఉంటే రూ.10 లక్షల వరకు పొందవచ్చు.ఎలా దరఖాస్తు చేసుకోవాలి..?వయస్సు 18 సంవత్సరాలు నిండి ఉండాలి. మీ వ్యాపారానికి సంబంధించి ఒక ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేసుకుని ఉండాలి. ప్రాజెక్టు రిపోర్టుతో పాటు వ్యాపార పత్రాలు, పాన్, ఆధార్, బ్యాంక్ అకౌంట్ వివరాలు కలిగి ఉండాలి. ్రావీఖీవీజు పోర్టల్ ద్వారా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు. మీ అర్హతలను అధికారులు పరిశీలించి ఆమోదం తెలుపుతారు. మీ దరఖాస్తు ఆమోదం పొందితేనే సబ్సిడీ అందుతుంది. అలాగే స్వయం సహాయక బృందాలతో (ఎస్‌హెచ్‌జీలతో) అనుబంధం ఉన్న వ్యక్తులు కూడా ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందవచ్చు. అర్హులైన ఎస్‌హెచ్‌జీ సభ్యులు చిన్న పరికరాలను కొనుగోలు చేసేందుకు రోజువారీ వ్యాపార ఖర్చుల కోసం ఒక్కొక్కరికి రూ.40 వేల వరకు ప్రారంభ మూలధనాన్ని పొందవచ్చు.

## అదరగొట్టిన ఆనంద్ దేవరకొండ.. ఆకట్టుకుంటున్న ఎపిక్ ట్రైలర్




టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ సోదరుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు ఆనంద్ దేవరకొండ. అయితే దొరసాని, మిడిల్ క్లాస్ మెలొడీస్, పుష్పక విమానం, హైవే, బేబీ.. ఇలా డిఫరెంట్ సినిమాలతో తనకంటూ ఓ ఐడెంటిటీని సొంతం చేసుకున్నాడు. ముఖ్యంగా సినిమా కథల ఎంపికలో ఆనంద్ దేవరకొండ చాలా డిఫరెంట్‌గా ఆలోచి స్తున్నా డు. బేబీతో బ్లాక్ బస్టర్ మూవీని ఖాతాలో వేసుకున్నాడు ఆనంద్ దేవర కొండ ఇప్పుడు ఎపిక్ సినిమాతో ప్రేక్షకుల ,ముందుకు రానున్నాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెం ట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాణంలో ఆదిత్య హాసన్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది.తాజాగా ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. ఇప్పటివరకు విడుదలైన టీజర్, సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఇప్పుడు ఈ సినిమా నుంచి ట్రైలర్ ను విడుదల చేశారు. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. హీరోయిన్ రష్మిక మందన్న ఈ ఈవెంట్ కి గెస్ట్ గా హాజరయి ట్రైలర్ ని విడుదల చేసారు. ఈ ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ ట్రైలర్ పై మీరూ ఓ లుక్కేయండి.

## అవికా గోర్ ఆ సీన్ చేయనంటే చేయనంది.



ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఎదురైన అనేక అనుభవాలను, ముఖ్యంగా కొన్ని సినిమాల నిర్మాణం వెనుక ఉన్న ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. మేము వయసుకు వచ్చాం చిత్ర ప్రివ్యూ ప్రసాద్ ల్యాబ్‌లో ప్రదర్శించినప్పుడు నాని, శర్వానంద్ వంటి అగ్ర హీరోలు సినిమాను చూసి ఎంతగానో ఆకట్టుకున్నారని తెలిపారు. “ఇలాంటి సినిమా మాకు వస్తుందా?” అని వారు అడిగారని, అది సినిమా విజయాన్ని ముందే సూచించిందని బెక్కం వేణుగోపాల్ గుర్తు చేసుకున్నారు. తనీష్ స్నేహితులుగా వీరంతా మేము వయసుకు వచ్చాం చిత్రానికి అపూర్వ మద్దతు అందించారని, నాని స్వయంగా వాయిస్ ఓవర్ ఇచ్చారని పేర్కొన్నారు. నేను లోకల్, సినిమా చూపిస్తా మామ వంటి చిత్రాల కోసం నటీనటుల ఎంపిక గురించి కూడా ఆయన వివరించారు. నేను లోకల్ కోసం మొదట సందీప్ కిషన్‌ను అనుకున్నారని, ఆ తర్వాత దిల్ రాజుతో చర్చించి నానికి కథ చెప్పగా, ఆయన 20 నిమిషాల కథ వినగానే నచ్చిందని, దానిని డెవలప్ చేశామని తెలిపారు. సాయి ధరమ్ తేజ్‌తో సినిమా తీయడానికి అనేక ప్రయత్నాలు చేసినా అవి కార్యరూపం దాల్చలేదని చెప్పారు.సినిమా చూపిస్తా మామ చిత్రం నిర్మాణ సమయంలో ఎదురైన ఒక ముఖ్యమైన సవాలును కూడా బెక్కం వేణుగోపాల్ పంచుకున్నారు. ఈ సినిమాలో అవికా గోర్ నటించిన కథలో ఇంటర్వెల్ వద్ద హీరోయిన్ గర్భవతి అవుతుందని, దానిపై కథ నడుస్తుందని వివరించారు. అయితే, అవికా గోర్ ఈ పోర్షన్‌ను చేయడానికి నిరాకరించారని, మార్పులు చేస్తేనే చేస్తానని చెప్పారని తెలిపారు. ఈ దశలో బెల్లంకొండ సురేష్ వంటి వారు కూడా రెండు వేర్వేరు ప్రాజెక్ట్‌లను (ఉయ్యాల, జంపాల) ఒకే కథగా మార్చమని సూచించారని, పంపిణీదారులు కూడా కథ మార్చడం సరైనదని అభిప్రాయపడ్డారని అన్నారు. వారి సూచనల మేరకు కథలో మార్పులు చేసి, అవికా గోర్‌కు కొత్త వెర్షన్ నచ్చడంతో సినిమా పూర్తైందని వివరించారు.డిస్ట్రిబ్యూటర్స్ తాను ఎంత ప్రాధాన్యత ఇస్తారో బెక్కం వేణుగోపాల్ స్పష్టం చేశారు. “ఇప్పుడు అయినా ఎప్పుడైనా డిస్ట్రిబ్యూటర్లే కదండీ ఫస్ట్ నా బాధను పంచుకునేది? నేను సినిమా తీసిన తర్వాత నాకు డబ్బులు ఇచ్చేది ఎవరు? డిస్ట్రిబ్యూటర్లు” అని ఆయన పేర్కొన్నారు. తమ సినిమాలను పంపిణీదారులకు ఎప్పుడూ చూపించి, వారి అభిప్రాయాలు తెలుసుకుని, నచ్చితేనే అమ్ముతానని, అది తమ సంప్రదాయమని ఆయన నొక్కి చెప్పారు. పంపిణీదారులు తమకు శాశ్వత భాగస్వాములని, వారి అనుభవం, మార్కెట్ జ్ఞానం ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు.

## ‘మీర్జాపూర్: ది మూవీ’ రివ్యూ.. ఓటిటి సెన్సేషన్ థియేటర్స్‌లో మ్యాజిక్ చేసిందా..?



మిర్జాపూర్ గద్దె కోసం జరిగే ఆధిపత్య పోరును కొత్త కోణంలో తెరపైకి తీసుకొచ్చారు. కాలీన్ భయ్యా (పంకజ్ త్రిపాఠి) తన పవర్‌ను నిలుపుకోవాలని చూస్తుండగా, తండ్రి మెప్పు పొంది ఆ కుర్చీ ఎక్కాలని మున్నా భయ్యా (దివ్యేందు శర్మ) ఆరాటపడుతుంటాడు. మరోవైపు గుడ్డు పండిట్ (అలీ ఫాజిల్), బబ్లూ పండిట్ (జితేంద్ర కుమార్) సోదరులు తమ కుటుంబం, పాత పగలు, అధికార దాహం మధ్య నలిగిపోతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో మిర్జాపూర్ సామ్రాజ్యాన్ని చేజిక్కించుకోవడానికి బబ్బన్ బబువా (రవి కిషన్) అనే సరికొత్త వ్యక్తి రంగంలోకి దిగుతాడు. దీంతో అక్కడి సమీకరణాలు ఒక్కసారిగా మారిపోతాయి. బీనా వదిన కూడా తనదైన శైలిలో పావులు కదుపుతుంది. ఈ పవర్ గేమ్‌లో చివరికి ఎవరు గెలిచారు, పాత శత్రుత్వాలు ఎలాంటి మలుపులు తిరిగాయి అనేదే ప్రధానాంశం.కథనం:వెబ్ సిరీస్‌తో ప్రేక్షకులకు అలవాటైన తుపాకుల మోతలు, రక్తపాతం, బూతులు, పగలు, ప్రతీకారాలు సినిమా వెండితెరపై మరింత భారీగా కనిపిస్తాయి. దర్శకుడు ఈ మిర్జాపూర్ ప్రపంచాన్ని థియేటర్ ఎక్స్‌పీరియన్స్‌కు తగ్గట్లుగా భారీ కాన్వాస్‌పై ఆవిష్కరించే ప్రయత్నం చేశాడు. అయితే ఓటీటీలో మాదిరిగా మూడు గంటల పాటు ప్రేక్షకులను థియేటర్లలో కట్టిపడేయడంలో కాస్త తడబడ్డారు. మొదటి సగంలో పాత పాత్రల మధ్య వైరం, కొత్త క్యారెక్టర్ల ఎంట్రీతో స్క్రీన్‌ప్లే ఆసక్తికరంగానే సాగుతుంది. కానీ సెకండాఫ్‌కి వచ్చేసరికి అనవసరమైన ట్రాక్‌లు, రొమాంటిక్ పాటలు రావడం వల్ల అసలు కథ పక్కదారి పడుతుంది. ముఖ్యంగా చాలా మంది క్యారెక్టర్లను ఒకేసారి తెరపై చూపించాలనే అత్యాశ వల్ల ఏ ఒక్కరి కథకూ సరైన ముగింపు దొరకదు. దీనికి తోడు మున్నా భయ్యాను మళ్లీ మళ్లీ అవమానించే సన్నివేశాలు సిరీస్‌లో చూసినవే కావడంతో కాస్త విసుగు తెప్పిస్తాయి. క్లైమాక్స్ యాక్షన్ ఎపిసోడ్స్ కూడా లాజిక్‌కు దూరంగా సాగాయి. ఓ భయంకరమైన గ్యాంగ్ వార్ సీన్‌లో చనిపోయాడనుకున్న గుడ్డు పండిట్.. ఒంటెకు ఇచ్చే ఇంజెక్షన్ తీసుకుని హల్క్‌లా మారిపోయి శత్రువుల మీద విరుచుకుపడటం సిల్లీగా అనిపిస్తుంది.

## బెత్లెహెం కుటుంబ యూనిట్’ మూవీ రివ్యూ..



ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇష్టం లేకపోయినా వేరే ప్రాంతానికి మకాం మార్చిన కాలేజీ విద్యార్థిని ఆష్లే (మమితా బైజు). తన పాత పరిచయాలను, వాతావరణాన్ని వదిలేసి రావడం వల్ల తీవ్రమైన అసంతృప్తితో ఉంటుంది. ఆమె ఉంటున్న ఇంటి పక్కనే జస్టిన్ (నివిన్ పాలి) ఉంటాడు. అతడు ఆష్లే కంటే వయసులో 12 ఏళ్లు పెద్దవాడు. కేటరింగ్ వ్యాపారం చేసుకుంటూ ఉంటాడు. తన గతంలో జరిగిన ఒక చేదు సంఘటనను మనసులోనే దాచుకుని, బయటకు కనిపించకుండా ఒంటరి జీవితం గడుపుతుంటాడు. అనుకోని పరిస్థితుల్లో వీళ్లిద్దరి మధ్య పరిచయం ఏర్పడుతుంది. ఆ తర్వాత వాళ్ళ ప్రయాణం ఎలాంటి మలుపులు తిరిగింది? చుట్టుపక్కల వాళ్ల ప్రభావం, ఎదురైన సంఘటనలు వీరి బంధాన్ని ఏ తీరానికి చేర్చాయి..? ఇద్దరి మధ్య ఏజ్ గ్యాప్ అనేది సమస్యగా మారిందా లేదా అనేదే ఈ చిత్ర కథ..ఒక సినిమాను మనం టెక్నికల్ అంశాలు, బడ్జెట్, భారీతనం కంటే ప్రేక్షకుల మనసుకు హత్తుకునే భావోద్వేగాలే సినిమాను నిలబెడతాయని దర్శకుడు గిరీష్ ఏ.డి మరోసారి నిరూపించాడు. ప్రేమ అనేది అప్పటికప్పుడు పుట్టే ఆకర్షణలా కాకుండా, ఓ విత్తనం పడే రోజు నుంచి అది పువ్వులా మారేంత సున్నితంగా, సహజంగా చూపించిన విధానం కట్టిపడేస్తుంది. ప్రతి పాత్రకు ఒక లోతైన, బలమైన నేపథ్యం ఉంటుంది. ఇందులో ఎవరూ పూర్తిగా మంచివాళ్లు లేదా చెడ్డవాళ్లు కారు, వాళ్ళ వాళ్ళ పరిస్థితులకు తగ్గట్లుగా ప్రవర్తించే మామూలు మనుషులే. ఒక చిన్న పట్టణం నేపథ్యాన్ని దర్శకుడు అద్భుతంగా వాడుకున్నాడు. ఇరుగుపొరుగు ఇళ్లు, అక్కడి చర్చి, వీధులు అన్నీ మన కళ్ల ముందు నిజంగా జరుగుతున్న ఫీలింగ్ ఇస్తాయి. ముఖ్యంగా ఆష్లే కనిపించకుండా పోయినప్పుడు వెతకడం, ఆ తర్వాత కారులో ఇద్దరూ కలిసి ప్రయాణించడం, గొడవ పడటం, మళ్లీ కలిసిపోవడం… ఈ ఎపిసోడ్ మొత్తం చాలా హృద్యంగా సాగుతుంది. ఇక ప్రపోజల్ సీన్ అయితే ఈ మధ్య కాలంలో వచ్చిన బెస్ట్ రొమాంటిక్ సన్నివేశాల్లో ఒకటిగా నిలుస్తుంది. కాలేజీ వార్షికోత్సవంలో జరిగే హంగామా కడుపుబ్బా నవ్విస్తుంది. సంభాషణల్లోని పంచ్‌లు బాగా పేలాయి. అయితే అక్కడక్కడా కొన్ని మైనస్‌లు లేకపోలేదు. జోయెల్ ప్రియురాలి అన్నయ్య క్యారెక్టర్ కథలో అంతగా ఇమడలేదు. అలాగే వినయ్ ఫోర్ట్ చిన్న పాత్ర, పదే పదే వచ్చే మద్యపాన సన్నివేశాలు కాస్త శృతి మించినట్లు అనిపిస్తాయి. ఏళ్ల కిందట వచ్చిన

## డెలులు’ టీజర్ విడుదల.. కడుపుబ్బా నవ్విస్తున్న యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్..!



యూత్‌లో ప్రస్తుతం ట్రెండ్ అవుతున్న ‘డెలులు’ అనే పదాన్నే టైటిల్‌గా తెరకెక్కుతున్న చిత్రం ‘డెలులు’. ప్రీతం కస్తూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను క్రియేటివ్ లాంచ్‌ప్యాడ్ బ్యానర్‌పై సంకీర్త్ కొండ నిర్మిస్తున్నారు. విజయ్ రాజ్‌కుమార్ కథ, అదనపు సంభాషణలు అందించగా.. రెష్మిత్ ఎస్. కౌశిక స్క్రీన్‌ప్లే, సంభాషణలు రాశారు. టైటిల్ నుంచే విభిన్నంగా అనిపిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. కొత్త నటీనటులతో తెరకెక్కుతున్న ‘డెలులు’ మూవీ టీజర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఒక నిమిషం 32 సెకండ్ల నిడివి ఉన్న ఈ టీజర్.. ‘బ్రేకప్ దేవా’ అనే డైలాగ్‌తో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత వచ్చే సన్నివేశాలు, పాత్రల మధ్య జరిగే సరదా సంభాషణలు టీజర్‌కు మంచి ఫన్ టచ్‌ను తీసుకొచ్చాయి.టీజర్‌లోని పలు డైలాగ్స్ ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. ‘ఆడదానివైన నువ్వు.. చీప్‌గా ఓ మగాడి కోసం మారతావా అంటావా.. సెల్ఫ్ రెస్పెక్ట్ లేదా నీకు’, ‘నువేమైనా ఫాదర్ ఆఫ్ ఇండియానా?’, ‘నువ్వు అత్తాపూర్‌కు రారా.. నీళ్ల ట్యాంకర్ దగ్గర ఆడోళ్లతో కొట్టిస్తా’, ‘కుక్కకు పుట్టినవా నువ్వు’ వంటి డైలాగ్స్ టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. ఈ డైలాగ్స్, కామెడీ సన్నివేశాలు సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ముఖ్యంగా ఓ ఇంటి నేపథ్యంలో చోటుచేసుకునే సరదా సంఘటనలు, పాత్రల మధ్య కెమిస్ట్రీ టీజర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. కామెడీతో పాటు కుటుంబ ప్రేక్షకులను అలరించే అంశాలకు కూడా సినిమాలో ప్రాధాన్యత ఇచ్చినట్లు టీజర్ చూస్తే అర్థమవుతోంది. మొత్తంగా టీజర్ ఆద్యంతం వినోదాత్మకంగా సాగుతూ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించేలా ఉంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్‌కు మంచి స్పందన రాగా.. తాజాగా వచ్చిన టీజర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది.సాంకేతికంగా కూడా ‘డెలులు’కు మంచి బృందం పనిచేస్తోంది. జై రాజ్ నాయుడు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. హరికృష్ణ కురపాటి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆది చెబ్రోలు సంగీతం అందిస్తున్నారు. టీజర్‌లో సంగీతం కూడా సన్నివేశాలకు తగ్గట్టుగా ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలో విజయ్ రాజ్‌కుమార్, వేణి రావు, అఖిల్ జాక్సన్, సాయి ప్రసన్న, శ్రీ రామ మండవ, అభినయ్ తుల తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. యువతను టార్గెట్ చేసే ఫన్, కామెడీ, ఎంటర్‌టైన్‌మెంట్ అంశాలతో ‘డెలులు’ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. టీజర్‌కు వస్తున్న స్పందనతో ‘డెలులు’ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. విభిన్నమైన టైటిల్, కామెడీతో కూడిన కథనం, ఫన్ ఎలిమెంట్స్ సినిమాకు ప్లస్‌గా మారే అవకాశముంది. మరి థియేటర్లలో ‘డెలులు’ ఏ స్థాయిలో నవ్వులు పూయిస్తుందో చూడాలి.

## రూటు మార్చిన రవితేజ.



మాస్ మహారాజ రవితేజ రీసెంట్ గా ఇరుముడి సినిమాతో బాక్సాఫీస్ ను షేక్ చేశారు. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది అలాగే కలెక్షన్స్ పరంగానూ ఈ సినిమా మంచి వసూళ్లను రాబడుతుంది. చాలా కాలం తర్వాత రవితేజ ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. ఈ సినిమాలో రవితేజ తన నటనతో కట్టిపడేసాడు. ఇరుముడి సినిమా తాజాగా రూ. 200కోట్ల క్లబ్ లోకి చేరిపోయింది. దాంతో రవితేజ ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. అలాగే ఇప్పుడు రవితేజ నెక్స్ట్ చేయబోయే సినిమాల గురించి ఆసక్తికర చర్చ జరుగుతుంది. రవితేజ ఎవరితో సినిమా చేయబోతున్నాడు. ఎలాంటి కథతో రాబోతున్నాడు అని ఆయన అభిమానులు ఈగర్ గా ఎదురుచూస్తున్నారు.ఇదిలా ఉంటే ఇప్పుడు రవితేజ రెండు సినిమాలను లైనప్ చేశారు. యువ దర్శకుడు హసిత్ గోలి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు రవితేజ. ఈ సినిమాలో మరో హీరో శ్రీవిష్ణు కూడా నటిస్తున్నాడు. ఈ సినిమా కామెడీ కంటెంట్ తో తెరకెక్కుతోందని తెలుస్తుంది. ఈ సినిమాతో పాటు వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు మాస్ రాజా. అయితే ఈ సినిమా లైన్ ఇదే అంటూ సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతుంది.మునుపెన్నడూ చేయని కథతో రవితేజ సినిమా చేస్తున్నారు. అదే హారర్ కామెడీ. రవితేజ తన కెరీర్ లో ఎప్పుడు హారర్ సినిమాలు చేయలేదు. మొదటి సారి ఇప్పుడు అలాంటి కథతో రానున్నారని తెలుస్తుంది. మాస్ రాజా రవితేజ, వివేక్ ఆత్రేయ కామెబినేషన్ లో అదిరిపోయే హారర్ కామెడీ సినిమా రానుందని ఇండస్ట్రీలో ఇన్ సైడ్ టాక్ మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది.


Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.